# Jesus Global Prayer Tower Ministries

# రక్షణ ధ్వని


| # | Song Section | # | Song Section | # | Song Section |
|---|---|---|---|---|---|
| 1 | నిర్మల హృదయాళుడా | 36 | దేవా స్తోత్రం | 71 | ఓ...యేసయ్యా |
| 2 | జీవించిద నీ కృపలో | 37 | గొఱ్ఱెపిల్లైన యేసయ్యా | 72 | యేసయ్యా - నా ప్రాణ ప్రియుడా |
| 3 | కరుణ, కృపలతో | 38 | పరలోకమే నా దేశము | 73 | స్తోత్రం యేసయ్యా |
| 4 | ఆకాశమందు నీవున్నావు | 39 | నీవెంత కాలము | 74 | నూతన గానము చేయుడి |
| 5 | ప్రియుడా - యేసయ్యా | 40 | Heaven | 75 | నూతన ఆరాధన |
| 6 | నీ రాకడ ఎప్పుడో | 41 | O' God | 76 | నీలోనే నా జీవం |
| 7 | శాశ్వతుడైన దేవా | 42 | కోట్లాది కోట్ల | 77 | యేసు నీ కృప నను విడువదు |
| 8 | తేజోమయుడా | 43 | వచ్చాడయ్యా | 78 | అంతా నీ వేనయ్యా |
| 9 | మహిమాన్వితుడా | 44 | ఎక్కలేనంత | 79 | వీచుము దేవా |
| 10 | యేసయ్యా నా దేవా | 45 | ఋణము | 80 | నీవు తప్ప నాకెవ్వరున్నార |
| 11 | ఓ జీవనదాత | 46 | ఆనందం | 81 | కృపనే కోరుకొంటిని |
| 12 | నిన్ను ప్రేమించుచున్నాను | 47 | సమస్తము నీవయ్యా | 82 | నా శైలము |
| 13 | కలువరి సిలువలో | 48 | స్తోత్రమయా | 83 | మృత్యుంజయుని గంటలు |
| 14 | కాపరి ఓ కాపరి | 49 | రాజా - రాజా | 84 | నీ కోరిక సిద్ధింపజేసి |
| 15 | నా ప్రియ యేసు | 50 | జీవాహారము నీవే | 85 | తండ్రియైన దేవా |
| 16 | కృంగిన హృదయాలు | 51 | దేవుని గొఱ్ఱెపిల్ల | 86 | నా ప్రియమైన యేసయ్యా |
| 17 | సిలువ రాజా | 52 | కృతజ్ఞతాస్తుతి | 87 | దేవా స్తోత్రముల్ |
| 18 | యేసయ్యా - నా యేసయ్యా | 53 | జీవముగల | 88 | కృపాసింహాసనాసీనుడా |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 19 | నీ కృప చాలును | 54 | ఆరాధింతును | 89 | నీ కోసమే నా యేసయ్యా |
| 20 | నీ సిలువ యాగం | 55 | సర్వాధికారి | 90 | పరిశుద్ధ నామంలో |
| 21 | కొదువ లేని ప్రేమ | 56 | నీ రూప | 91 | హల్లెలూయ - అనిపాడి |
| 22 | స్తుతికి పాత్రుడవు.... | 57 | యేసుదేవా | 92 | మా మధ్యన నివసించు |
| 23 | యేసు - యేసు | 58 | నిన్ను ప్రేమించుచున్నాను | 93 | ఉన్నతుడా - మహోన్నతుడా |
| 24 | పరిశుద్ధాత్మ దేవా | 59 | అల్లెలూయ స్తుతిపాడెద | 94 | ఆకాశ మందున్న దేవా |
| 25 | దేవా నా మొర వినుమా | 60 | అంతా నీవేనయ్యా | 95 | ఆత్మ దేవుడా |
| 26 | నా జీవము..నా ఊపిరి | 61 | నన్ను మరువని దేవా | 96 | నిత్యము |
| 27 | నా ప్రాణమా | 62 | ఆరాధన | 97 | కోటి కోటి స్తోత్రములు |
| 28 | నా యేసయ్యా | 63 | భారతదేశం - నా దేశం | 98 | నీఉంటే నాకు |
| 29 | ఆకాశ మేఘాలలో | 64 | స్తోత్రబలి - నీకే యేసయ్యా | 99 | నా యేసు |
| 30 | నా జీవితం నీకంకితం | 65 | యేసయ్యా - ఎంతమంచి | 100 | నీవే నీవే |
| 31 | JESUS JESUS | 66 | నా హృదయము - నీకిచ్చెద | 101 | స్తోత్రరూపమగు |
| 32 | మృత్యుంజయుడు | 67 | నాకాపరి | 102 | దేవా నీ కృపను బట్టి |
| 33 | దేవుని స్తుతియించుడి | 68 | నీ పాలము | 103 | అనురాగపూర్ణుడా |
| 34 | నా ప్రాణ ప్రియుడా | 69 | స్తోత్రములు | 104 | కృపాసాగరా |
| 35 | ఆశ్చర్యకరుడా | 70 | నాలోని దీపము | 105 | నీ కృపయే దినం దినం |
| | | | | 106 | విజయమే హే! |
| | | | | 107 | ఈ జీవితాన పదే పదే |

# నిర్మల హృదయాళుడా

నిర్మల హృదయాళుడా...

ప॥ నిర్మల హృదయాళుడా నిరంతర స్తోత్రార్హుడా

నీకే స్తోత్రములు - ఆమేన్ - ఆమేన్ నీకే స్తోత్రములు ॥నిర్మల॥

నా రక్షణకై - నీ రుధిరమును

కలువరి సిలువలో - ప్రోక్షించినావా

మారని రక్షకుడా - మార్పులేని నా ప్రభువా ॥ నిర్మల॥

నా జీవమును - నీ జీవముతో

దేవునిలో - దాచినవాడా

మారని కాపరివి - మార్పులేని నా ప్రభువా

నిన్న నేడు నిరంతరం - ఉన్న దేవుడవు

మారని దేవుడవు - మార్పులేని నా ప్రభువా. ॥నిర్మల॥

పరిశుద్ధుడవు - పరిపూర్ణుడవు

ఆకాశ మండలములో – హెచ్చైన వాడా

మారని యాజకుడా - మార్పులేని నా ప్రభువా. ॥నిర్మల॥

# జీవించిద నీ కృపలో

ప|| జీవించెద నీ కృపలో - నే నిలచెద నీ సాక్షిగా
అంతిమ ఘడియవరకు....ఆఖరి శ్వాసవరకు ఇలలో ||జీవించెద||

క్షయమైన ఈలోకంలో - మర్త్యమైన దేహముతో
రక్తము కారునంతగా - పాపముతో పోరాడి
పాపముతో పోరాడి. ||జీవించెద||

పరదేశినై ఈలోకంలో - యాత్రికుడనై ఈ గుడారంలో
ఆత్మకు విరోధముగా - పోరాడు శరీరాన్ని విసర్జించి
పోరాడు శరీరాన్ని విసర్జించి ||జీవించెద||

ఆశ్చర్యకరుని సేవలలో - ఆత్మ దేవుని సన్నిధితో
జీవవాక్యము చేబూని – జ్యోతినై ప్రకాశించి
జ్యోతినై ప్రకాశించి ||జీవించెద||

# కరుణ, కృపలతో...

పII కరుణ, కృపలతో నన్ను బలపరచు దేవా
ఓ యేసు నా రక్షకా

మారిపోయినది నా జీవితము
నీ వాక్యపు వెలుగుదయించగనే
పాపము చేయక నీవాక్యములన్
నాహృదిలో నింపు కొంటిని ||కరుణII

ఒంటరినైతిని, నీ సేవలలో
విలపించితిని, ఆవేధనతో
అపహసించిరి, ఆత్మీయులంతా
నే చేరితిని నీ సిలువ చెంత. ||కరుణ||

దీనుడనైతిని, సాత్వికుడైతిని
వెదకితిని నీ పాదములు
పట్టుకొంటిని నిను ఎడబాయక
దరిచేరితిని - నీదాసుడనై ||కరుణII

స్తుతియించుచును కొనియాడుచును
మహిమపరతును, నిను ఎడబాయక
నా జీవన వాహిని ఇలలోన
నీ సేవలతో సాగిపోయెద. ||కరుణ||

# ఆకాశమందు నీవున్నావు...

ప॥ ఆకాశమందు నీవున్నావు
నాకేదియును అక్కరలేదు
శ్రీమంతుడా, అద్వితీయుడా
అమరత్వములో ఉన్న దేవుడా .                ||ఆకాశ||

పరము నుండి భువికొచ్చినావు
సిలువలో నాకై బలియైనావు
రుధిరమే చింధించి నాకై
తెరచితివి జీవపు వాకిళ్ళు                ||ఆకాశ||

విరిగిన హృదయాల కాసన్నుడా
నలగిన మనస్సుకాశ్రయుడా
విరిగి నలిగిన నా హృదయంలో
తెరచితివి కృప వాకిళ్ళు .                ||ఆకాశ||

అడుగుచోటెల్ల నాకిచ్చినావు
వెదకు స్థలములలో దొరికావు నీవు
తట్టితిని నీ హృదయపు తలుపులు
తెరచితివి ఆకాశవాకిళ్ళు .                ||ఆకాశ||

# ప్రియుడా - యేసయ్యా...

ప॥ ప్రియుడా యేసయ్యా - నీవే నా దేవుడవయ్యా
యుగ యుగములకు తరతరములకు
నా జీవితానికి నా జీవనానికి
నీవే దేవుడవు - నీవే దేవుడవు ||ప్రియుడా||

పర్వతములు పుట్టక మునుపే
భూపునాదులు వేయక మునుపే
నాతల్లి గర్భన రూపింపమునుపే
నీవే దేవుడవు - నీవే దేవుడవు ||ప్రియుడా||

తల్లి తన బిడ్డలను మరచిన
నీవు మరువ జాలవు
నీకృప హస్తపు నీడలలో
నిత్యము దాచెదవు - నిత్యము కాచెదవు ||ప్రియుడా||

మరువలేను ఆ సిలువ ప్రేమ
మరపురానిది ఆ సిలువ యాగం
కలువరిసిలువ కాంతులలో
నిత్యము సాగెదను - నేనిత్యము సాగెదను ||ప్రియుడా||

|

# నీ రాకడ ఎపుడో...

ప॥ ఎపుడో - ఎపుడో - ఎపుడో - ఎపుడో
నీ రాకడ ఎపుడో
యేసయ్యా, యేసయ్యా, యేసయ్యా, ప్రేమమయ. ॥ ఎపుడో॥

యేసయ్యా నీవు వస్తావని - నాకెన్నో ఈవులిస్తావని
నిరీక్షణతో, నిబంధనలతో, వేచితి నీకై కాచితిని ॥ యేసయ్యా॥

యేసయ్యా నీవు వస్తావని - నాకెన్నో వస్త్రాలిస్తావని
నా నడుము కట్టుకొని నాదివిటీ పట్టుకొని
వేచితి నీకై కాచితిని || యేసయ్యా ||

యేసయ్యా నీవు వస్తావని - నా కన్నీళ్లు తుడుస్తావని
నా వేధనలో, నా శోధనలో - వేచితి నీకై కాచితిని ॥యేసయ్యా॥

# శాశ్వతుడైన దేవా...

ప|| శాశ్వతుడైన దేవా నా శాశ్వత నివాసమా
శాశ్వత కృపతో - నను నడిపించు మా
శ్వేత సింహాసనానికి - నన్ను చేర్చుమా ||శాశ్వత||

రమ్యమైన నీ నివాసంలో - రమణీయమైన స్థలములలో
చేరాలని, చూడాలని, ఆశగొనియున్నది
దేహం, ఆశగొనియున్నది ||శాశ్వత||

తేజోవాసుల నివాసములలో తేజోమయుని చేరాలని
తేజో మహిమలో నేనిలచి - తేజరిల్లాలని
ఆశగొనియున్నది - ప్రాణం ఆశగొనియున్నది ||శాశ్వత||

నిత్యమైన నీ నివాసములో - నిత్యము నీ సముఖములో
నిత్యము నిన్నేస్తుతించుచు - నీలో నేనై నిలవాలని
ఆశగొనియున్నది - ఆత్మ ఆశగొనియున్నది ||శాశ్వత||

# తేజోమయుడా

ప॥ తేజోమయుడా యేసయ్యా - నీ కృపలోనే పిలిచితివా
నను నీ కృపలోనే పిలిచితివా
యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా
యేసయ్యా - నను - నీకృపలోనే పిలిచితివా ॥తేజో॥

ప్రేమించితివి పాపులను - ద్వేషించితివి పాపమును
పాపుల స్నేహితుడా - పాపుల రక్షకుడా..యేసు ॥తేజో॥

పేదల పాలిటి పెన్నిధి నీవే - ఆర్తనాధుల ఆశ్రయుడా
పేదల ప్రియుడా - ఆశ్రయ నాధుడా...యేసు ॥తేజో॥

జనియించితివి భువిలోనా - నెరవేర్చితివి తండ్రి చిత్తము
పావన జన్ముడా - లోక కళ్యానార్థుడా...యేసు ॥తేజో॥

జయించితివి శత్రువును - విరిచితివి మరణపు ముళ్ళును
జయశీలుడా - పునరుత్థానుడా...యేసు ॥తేజో॥

యేఘురూఢుడై ఏతెంచెదవు
పరిశుద్ధులతో పరివారముతో
పావన చరితుడా - పరిశుద్ధదేవుడా..యేసు ॥తేజో॥

# మహిమాన్వితుడా....

ప॥ మహిమాన్వితుడా - మహిమ స్వరూపుడా
నీ కృపలోనే ఆనందం - నీ కృపలోనే ఆదరణ ॥మహిమ॥

అవధులులేని పాపాలకు
నిరీక్షణ లేని రోగాలకు
నీ రక్తములో నాకు క్షమాపణ
నీ గాయములలో నాకు స్వస్థత ॥మహిమ॥

దప్పిగొనియున్న దేహానికి
తృష్ణగొనియున్న ప్రాణానికి
నీ జీవజలము నా సేద తీర్చె
శాశ్వత జలములై నాలో ప్రవహించె ॥మహిమ॥

ఆది అంతము లేనివాడవు
అంతము లేని ప్రేమస్వరూపి
మరణపు ముల్లు విరిచితివి
నిత్యమహిమలో నను చేర్చుటకై ॥మహిమ॥

ఆకాశము నీ సింహాసనము
భూమి నీ పాదపీఠము
యెరూషలేమే నీ పట్టణము
అలంకరించితివా - నాకై నూతన పరచితివా ॥మహిమ॥

# యేసయ్యా నా దేవా

ప|| యేసయ్యా నా దేవా - నీకే స్తుతి స్తోత్రము
నా మొర్ర నీ యొద్దకు - చేరనిమ్ము దేవా ||యేసయ్యా||

కష్టదినములలో - విముఖుడైయుండకు
కన్నీటిలో - తోడైయుండుము
పొగ ఎగిరి పోవునట్లుగా
నా దినముల్ తరుగుచున్నవి ||యేసయ్యా||

గాఢాంధకారములో - మూల్గుచున్నది నా ప్రాణం
మరణచ్ఛాయలతో - నిండియున్నది నా జీవం
పొయ్యిలో నిది కాలునట్లుగా
నా ఎముకల్ కాలుచున్నది ||యేసయ్యా||

నీదు రక్తములో నన్ను కడిగితివి
నీదు కృపతో నన్ను నింపితివి
నా పెదవులు మూసుకొనక
నీతి సువార్తన్ ప్రకటింతును ||యేసయ్యా||

# ఓ జీవనదాత

ప|| ఏనాటికైనా నిను చూచెద - ఎన్నటికైనా దరిచేరెద
ఓ జీవనదాత - ఓ జీవవిధాత ||ఏనాటి||

పాపములో నుండి నీవే - పరిరక్షించినావే
నాశకరమైన గుంటనుండి - నను లేవతీసితివే
ఓ జీవనదాత - ఓ జీవవిధాత ||ఏనాటి||

జీవాహరము నీవే - జీవ జలములు నీవే
జీవమియ్యనా కొరకే - నీ జీవార్పణ చేసితివే
ఓ జీవనదాత - ఓ జీవవిధాత ||ఏనాటి||

నా మదిలో నీవే నా హృదయంలో నీవే
ఈ శరీరము నీ స్వాస్థ్యము - ఈ దేహం నీ అలయము
ఓ జీవనదాత - ఓ జీవ విధాత ||ఏనాటి||

కనిపించేనా కన్నులకు కనిపించని నీ స్వరూపము
కనిపించును ఏనాడో - ఆనాడే నా జీవితానందము
ఓ జీవనదాత - ఓ జీవవిధాత ||ఏనాటి||

# నిన్ను ప్రేమించుచున్నాను....

ప॥ ప్రభువా - ప్రభువా - ప్రభువా - ప్రభువా
నిన్ను ప్రేమించుచున్నాను ||ప్రభువా||

పగలు నే మొరపెట్టగ - రాత్రినే ప్రార్థించగ
నాకుత్తర మిస్తున్న దేవా
నేనరుడను కాను పురుగును నేను
నరులచే నింధింపబడినవాడను ||ప్రభువా||

తల్లి గర్భమున - రూపింపబడ మునుపే
నన్నెరిగిన నా యేసునాధ
నిన్నే నమ్మినవాడను - నీకై జీవించెదను
ననుకాచిబ్రోవుమయ్యా..యేసయ్యా ||ప్రభువా||

నీ దిక్కున చూచి నా ఆత్మనెత్తి
ఆత్మ సత్యముతో ఆరాధింతున్
నన్నాదరించి – నన్ను రక్షించి
నిత్య జీవమొసగవయ్యా - యేసయ్యా ||ప్రభువా||.

# కలువరి సిలువలో....

ప॥ కృపలో - కలువరి సిలువలో
కృపామయుని - కరుణామయుని
కల్వరి ధారలు - నాలో కృపాజ్వాలలు ॥కృపలో॥

నన్ను గన్నది ఆకృపయే
నన్ను పిలిచినదా కృపయే
బలహీనతలో బలపర్చి
పూర్ణశక్తిని నా కొసగి ॥కృపలో॥.

నన్ను నిలిపిన దాకృపయే
నన్ను నడిపిన దాకృపయే
నా నేత్రములు వెలిగించి
నా ముందుంచె మహిమైశ్వర్యం ॥కృపలో॥

నన్ను విడువని దాకృపయే
నన్ను ఎడబాయని దాకృపయే
తుఫానులెన్నో రేగినను
పెనుగాలులెన్నో విచినను ॥కృపలో॥

# కాపరి ఓ కాపరి...

ప॥ కాపరి ఓ ......
నా మంచి కాపరి - గొర్రెల కాపరి

నీదు గొర్రెలము - నీదు కాపుదలలో
దొంగైయున్నదపవాది
దీచనైయున్నాడు. ||కాపరి॥

నీదు మందలో నుండి - నీదు మేపుదలలకై
నీదు స్వరము వినుటకై
వేచియున్న గొర్రెలము ||కాపరి॥

పచ్చిక బయళ్ళలో - పరుండ చేయు కాపరి
శాశ్వత జలాలకు - నడిపించు కాపరి. ||కాపరి॥

నీవే ద్వారము - నీవే జీవము
ఆత్మల రక్షించు - ఓ గొప్ప కాపరి ||కాపరి॥

నీదు రక్తములో - రక్షనిచ్చిన కాపరి
పరమున నివాసము - సిద్ధపర్చు కాపరి. ||కాపరి॥

# నా ప్రియ యేసు....

ప॥ నా ప్రియ యేసు - నా ప్రియ యేసు
నా ప్రాణానికి - అతి ప్రియుడా
నిన్ను ఆరాధింతునయ్యా
ఆత్మతో సత్యముతో ||నాప్రియ|

పాపినైన నన్ను వెదకి - ప్రాణమిచ్చితివా
నీదు రక్తప్రోక్షణములో - నన్ను కడిగితివా
మరణములో నుండి జీవానికి
నన్ను నడిపితివా యేసు ||నాప్రియ||

రోగినైన నన్ను కావ - రోగిగా మారితివా
గాయపడిన హస్తములతో - నన్ను తాకితివా
రోగాలలో నుండి స్వస్థత
నాకు నొసగితివా యేసు ||నాప్రియ||

దీనుడైన నన్నుబ్రోవ - దీనునిగా ఇలయారితివా
దీనత్వములో నున్ననాకు - దర్శన మొసగితివా
ఆత్మీయ దరిద్రతలో నున్న నాకు
ఐశ్వర్య మొసగితివా యేసు ||నాప్రియ||

# కృంగిన హృదయాలు...

ప|| కృంగిన హృదయాలను – లేపువాడవు
నలిగిన హృదయాలకు - నెమ్మదినిచ్చు నజరేయుడా
యేసు - నీవైపే చూచుచూ
నే ఆగిపోక సాగెదము ||కృంగిన||

పాపపు ఊబిలోపడి కృంగితిని
పనికిమాలిన వాడనైతిని
యేసు నీ కృప వాత్సల్యమే
నన్ను లేపి నీ బండపై నిల్పే. ||కృంగిన||

శ్రమ దినములలోనే కృంగితిని
బలహీనతలో పడిపోయితిని
యేసు - నీ సిలువ శాంతి
నన్నత్తుకొని ఆదరణ నిచ్చె ||కృంగిన||

మనుష్యుల వైపు - నే చూచితిని
మరణ ప్రవాహములో చిక్కుకొంటిని
యేసు - నీ రుధిర బలమే
నన్నాదుకొని - అద్దరికి చేర్చే ||కృంగిన||

# సిలువ రాజా..

ప॥ సిలువ రాజా - సీయోను రాజా
షాలేము రాజా షారోను రాజా

ఏమని వర్ణింతును - యేసయ్యా - ఏమని కీర్తింతును
నీదు కృపను - నీదుకృపను - నీదు కృపను ॥ఏమని॥.

కటిక చీకటిలో - నన్ను కౌగలించితివి
మరణచ్ఛాయలలో నాకు – మహిమ వెలుగు చూపితివి. ॥ఏమని॥

ఎన్నిక లేని నన్నును - ఏర్పరచుకొన్నావు
బలములేని నాకు - నీకృపా బలమిచ్చి ॥ఏమని॥

ఒంటరినైన నన్నును – వాగ్ధానములతో పిలచి
జనములేని నాకు - వేవేల జనమునే సమకూర్చినన్ ॥ఏమని॥

# యేసయ్యా - నా యేసయ్యా

ప॥ యేసయ్యా - నా యేసయ్యా
నిన్నే స్తుతింతునయ్యా
నా స్తుతికి ఆరాధనకు
నీవే అర్హుడవయ్యా - నీవే అర్హుడవయ్యా. ||యేసయ్యా||

నీ సిలువే - నా రక్షణ నిలయం
నీ రుధిరమే - నా పాప పరిహారము
నీ సిలువకాంతి - నాకు ప్రశాంతి
నీ కౌగిలిలో - నిత్య సుఖశాంతి ||యేసయ్యా||

నీ మందిరమే నా నివాసము
నీ సన్నిధియే - నాకు సమాధానము
నీ బలమే నా ఆరోగ్యము
నీ కృపయే - నా నిత్య ఐశ్వర్యము ||యేసయ్యా||

నీ నామమే నా గానము
నీ నామస్మరణే - నా ఆత్మకానందము
నీ నామంలో నా జీవము
నీ నామంలో - నిత్య జీవమార్గము. ||యేసయ్యా||

|

# నీ కృప చాలును...

ప॥ కృప చాలును యేసయ్యా - నీ కృప చాలును
కలిమిలో లేమిలో - వేదనలో, శోధనలో
నీ కృప చాలును - నా యేసయ్యా - నీ కృపచాలును. ॥కృపచాలును॥

ఒకని కలిమి విస్తరించుట
జీవమునకు మూలము కాదు
నీ కృపా - జీవము కంటే ఉత్తమము - ఉత్తమము ॥కృపచాలును॥

నీ కృప నొందిన నోవాహు
జలప్రళయమున జయించెను
నీ కృపా - నిత్య జీవమునిచ్చెను - ఇచ్చెను ॥కృపచాలును॥

నీ కృప కలిమి విస్తరించుమా
నీ కృపలోనే జీవింప జేయుమా
నీ కృపా - శాశ్వత కృపగా నాలోనుంచుమా
నాతో నుంచుమా ॥కృపచాలును॥

# నీ సిలువ యాగం..

ప|| నీ సిలువ యాగం - నీ ప్రాణ త్యాగం
నా కోసమే -నా కోసమే- నా కోసమే -నా కోసమే
యేసు నాకోసమే ||నీ సిలువ||

యెరూషలేము పురవీధులలో - వీధి వీధి తిరుగుచు
సిలువను మోయుచు - గొల్గొత కేగినది
నాకోసమే - నా కోసమే - నాకోసమే - నా కోసమే
యేసు నాకోసమే ||నీ సిలువ||

శిరస్సుపై ముళ్ళకిరీటం - చేతులలో మేకులు
ప్రక్కలో బల్లెపు పోటు - గ్రక్కున పొడిచినది
నాకోసమే - నా కోసమే - నా కోసమే - నా కోసమే
యేసు నాకోసమే ||నీ సిలువ||

నిన్ను బట్టి దినమెల్ల - వధియింపబడితిని
వధకు సిద్ధమైన గొర్రెపిల్ల నైతిని
నీకోసమే - నీ కోసమే - నీ కోసమే నీ కోసమే
యేసు నాకోసమే ||నీ సిలువ||

# కొదువ లేని ప్రేమ....

ప|| నీ ప్రేమ నీదు ప్రేమ - నాదు హృదిలో - యేసయ్యా
కొదువ లేనిది - కొరత లేనిది
కొలవ లేనిది - కొలత లేనిది ||నీ ప్రేమ||

ఆకాశములకన్నా - దాని నక్షత్రములకన్నా
సూర్యుని కన్నా - చంద్రుని కన్నా
ఉన్నత మైనది - అత్యున్నతమైనది ||నీ ప్రేమ||

భూమి లయమైన - పంచభూతములే లయమైనా
తల్లి మరచిన – తండ్రి విడచిన
శాశ్వతమైనది - నిత్య శాశ్వతమైనది ||నీ ప్రేమ||

సిలువ మోసినది - సిలువ కెక్కినది
గాయాలు పొందినది - రక్తాన్ని చిందినది
నన్నెత్తు కొన్నది - నన్నెత్తు కొన్నది ||నీ ప్రేమ||

|

# స్తుతికి పాత్రుడవు....

ప|| స్తుతికి పాత్రుడవు - స్తోత్రములకు నీవే అర్హుడవు
నా ఎదలో ఉన్న యేసయ్యా - స్తోత్రములు
స్తోత్రములు - స్తోత్రములు - స్తోత్రములు ||స్తుతి||

మొదటివాడవు నీవే కడపటి వాడవు నీవే
జీవించువాడవు నీవే - జీవాధిపతియు నీవే
నీవే - నీవే - నీవే - నీవే - యేసయ్యా - నా యేసయ్యా ||స్తుతి||

పరలోకవాసివి నీవే - పరమందు యోగ్యుడవు నీవే
నాకున్న వాడవు నీవే - నాకుత్తరవాదివి నీవే
నీవే - నీవే - నీవే - నీవే - యేసయ్యా - నా యేసయ్యా ||స్తుతి||

రానున్న వాడవు నీవే - రాజాధి రాజవు నీవే
నా నిరీక్షణ నీవే - నా కాధారము నీవే
నీవే - నీవే - నీవే - నీవే - యేసయ్యా - నా యేసయ్యా ||స్తుతి||

# యేసు - యేసు

ప|| యేసు - యేసు - యేసు - నాదు ప్రియ యేసు
నిన్నే - నిన్నే - నిన్నే - నిన్నే స్తుతియింయిందు - నిన్నే ప్రార్థింతు
ఇప్పుడు స్తుతియింతు - ఇప్పుడు ప్రార్థింతు
ఎల్లవేళలందు స్తుతియించి – ప్రార్థింతు ||యేసు||

విసుగక నిత్యము ప్రార్థింతు - మెళకువ గల్గి ప్రార్థింతు
ప్రతి విధమైన శోధన నుండి - తప్పించి నను రక్షించు ||యేసు||

ఆత్మతో ప్రార్థింతు - మనస్సుతో ప్రార్థింతు
ప్రాణాత్మ దేహములన్ని - ఏకము చేసి ప్రార్థింతు ||యేసు||

ఉపహసించి ప్రార్థింతు - ఏకాంతమున ప్రార్థింతు
పరిశుద్ధాత్మను - నాపైన - కుమ్మరించు - కుమ్మరించు ||యేసు||

# పరిశుద్ధాత్మ దేవా

ప॥ దిగిరమ్ము వేగ, దిగిరమ్ము - పరిశుద్ధాత్మ దేవా
దిగిరమ్ము నాపై దిగిరమ్ము - పరిశుద్ధాత్మ దేవా.

దేవుని ప్రేమను - నా హృదిలో కుమ్మరించన
సిగ్గుపడని నిరీక్షణ నా ఆత్మలో వుంచను
పావురమువలె దిగిరమ్ము – పావురము వలె దిగిరమ్ము ||దిగిరమ్ము||

అన్య భాషలు నా నోట పలుక
ప్రవచనాలు నాలో నుండి వెడల
అగ్ని జ్వాలలై దిగిరమ్ము - అగ్ని జ్వాలలై దిగిరమ్ము ॥దిగిరమ్ము|

స్వస్థత వరమును నా కొసగి
అద్భుతములు చేయు శక్తినివ్వ
పరిశుద్ధ అగ్నియై దిగిరమ్ము -
పరిశుద్ధ అగ్నియై దిగిరమ్ము ॥దిగిరమ్ము|

జ్ఞాన వాక్యముతో నన్ను నింపి
జ్ఞానాత్మ పూర్ణునిగా నన్ను జేయ
జ్ఞానాత్మ అగ్నియై దిగిరమ్ము
పరిశుద్ధ అగ్నియై దిగిరమ్ము ॥దిగిరమ్ము|

సాతాను క్రియలు లయపరచన్
సాతాను శక్తులను దహియించన్
దహించు అగ్నియై దిగిరమ్ము పరిశుద్ధ అగ్నియై దిగిరమ్ము. ॥దిగిరమ్ము|

# దేవా నా మొర వినుమా

ప॥ దేవా నా మొర వినుమా
నా మొరవినుమా - నా మొరవినుమా
సైన్యములకు అధిపతియైన నా దేవా నా ప్రభువా
కలువరి సిలువలో బలియైన నా దేవా నా ప్రభువా ॥దేవా॥

వెక్కి వెక్కి ఏడ్చితిని - వెక్కసమైన నా జీవితములో
ఎక్కడ నా యేసని - ఎక్కడ నా యేసని
వెదకితిని - నే వేధనతో ॥దేవా॥

నా అన్నవారు నను నిందించిరి
నా స్నేహితులు నను తూలనాడిరి
నాకెవ్వరు లేరు ఇలలో - నాకున్న వాడవు నీవేనయ్యా ॥దేవా॥

నే అల్పుడను - అయోగ్యుడను
అపాత్రుడను అనర్హుడను
యోగ్యుడవు నీవే యేసయ్యా
నిన్నే ఘనపరతునయ్యా ॥దేవా॥

ఆత్మాభిషేకం - ఆత్మ వరములు
ఆత్మఫలము – ఆత్మలో ఫలియించి
ఆత్మానంద భరితుడనై ఆగమనమున నిను హత్తుకొనెద ॥దేవా॥

# నా జీవము..నా ఊపిరి....

ప|| నా జీవము - నా ఊపిరి - నా సమస్తమూ
నీవేనయ్యా - నీవేనయ్యా - నీవేనయ్యా
యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా
హల్లెలూయ - హల్లేలూయ - హల్లేలూయ ||నా జీవము||

కరువైనా కాటకమైన - వేధనలైనా శోధనలైన
ఏవైనా అవి ఎన్నైనా - ఏదైనా అవి ఎన్నైనా ||నా జీవము||

సుఖమున్న - సౌఖ్యమే లేకున్నా
ఐశ్వర్యమున్న - అసలే లేకున్నా
ఏ వున్నా అవి లేకున్నా - ఏవున్నా అవి లేకున్నా ||నా జీవము||

మరణమైన - జీవమైన
ఉన్నవియైన - రాబోవునవియైన
ఏదైనా అది ఎంతైన - ఏదైనా అది ఎందైన ||నా జీవము||

# నా ప్రాణమా...

ప॥ నా ప్రాణమా - భయమెందులకు
నా జీవమా - దిగులెందులకు
కలత పడక - కలవర పడక
సాగి పొమ్ము - ఈ యాత్రలో

నిన్ను పిలచిన యేసయ్యా - నీ తోడైయున్నాడు గా
నిను విడువక ఎడబాయక - నీ తోడై యున్నాడుగా ॥నాప్రాణమా॥

నీకు విరోధముగా - రూపింపబడిన ఏ ఆయుధం
వర్థిల్లదు - వర్థిల్లదు - వర్థిల్లదు వర్థిల్లదు ॥నా ప్రాణమా॥

శోధనలెనొచ్చినా – వేధనలు వెంటాడిన
కలవరపడ వద్దన్న యేసయ్యా - నీతో డై యున్నాడుగా ॥నా ప్రాణమా॥

# నా యేసయ్యా

ప॥ నా యేసయ్యా - నా సర్వమా
నీ ప్రేమ బంధం - నీ ప్రాణత్యాగం
వర్ణింప శక్యమా - వివరింప నా తరమా. ॥నా యేసయ్యా॥

ద్రాక్షా వల్లిని నీవైతివి - తీగనుగా నన్ను చేర్చితివి
నన్ను పోషింప - నన్ను ఫలయింప
బలియైతివా - ఈ భూమిలో ॥నా యేసయ్యా॥

గొర్రె పిల్లను నేనైతిని
నా మంచి కాపరి నీవైతివి
నీ మందలో నన్ను చేర్చితివి
నీ కాపుదలలో నన్నుంచితివి ॥నా యేసయ్యా॥

సిలువలో - నాకై వ్రేలాడితివి
సిలువలో - నాకై మరణించితివి
నీ సిలువ త్యాగం - నీ సిలువ మరణం
నీ ప్రేమ బంధమే - నీ ప్రాణ త్యాగమే ॥నా యేసయ్యా॥

# ఆకాశ మేఘాలలో...

ప|| ఆకాశ మేఘాలలో - అరుదెంచు యేసయ్యా
ఈ దీనుని - నీ జ్ఞాపకములో ఉంచుకోవయ్యా ||ఆకాశ||

యెరుపువలె నీ వచ్చు వేళ
ఆకాశము వెలవెల పోయింది
నా హృదయంలో ఆనందపు కేక
వెల్లి విరిసింది - వెల్లివిరిసింది ||ఆకాశ||

కొదమ సింహమై నీ వచ్చు వేళ
అగ్నిమయమయ్యే భూలోకము
ప్రతి నేత్రము నిను చూచును
ప్రతి పెదవి నిను స్తుతించును ||ఆకాశ||

మహిమరాజై నీ వచ్చు వేళ
మహిమతో నిండె వధూ సంఘము
కనురెప్ప పాటులో నిను చేరును
పరవశించి పాడును పరవశించి పాడును ||ఆకాశ||

|

# నా జీవితం నీకంకితం....

ప॥ నా జీవితం నీ కంకితం - నే బలి నీకేనయ్యా
యేసు - యేసు - యేసు - నే బలి నీకేనయ్యా

నా జీవితయాత్రలో - నా మార్గం నీవేనయ్యా
వేరెవ్వరను నేనాశ్రయించన్
నా ఆశ్రయం నీవేనయ్యా ॥నా జీవితం॥

నీ సిలువ మార్గంలో - నే నడచుచున్నపుడు
నీ వాక్యము నాకు దీపమై - నను నడుపు నీ మార్గంలో ॥నా జీవితం॥

బాకా లోయలలో - నేబడి వెళ్ళునప్పుడు
నీ జీవజలములు - నాకు సేద తీర్చున్
నను నడుపును నీ ఆత్మయే ॥నా జీవితం॥

# JESUS JESUS

JESUS JESUS JESUS MY DEAR JESUS
I WILL PRAISE YOU, I WILL PRAY YOU

NOT TO FAINT I PRAY ALWAYS
I WILL WATCH AND PRAY ALWAYS
RESQUE ME IN EVERY TRMPTATION
BRING ME INTO SALVATION "JESUS"

I WILL FAST AND PRAY ALWAYS
I WILL ALL ALONE AND PARY ALWAYS
POUR ON ME POUR ON ME
THY SPIRIT POUR ON ME "JESUS"

I WILL PRAY WITH MY SPIRIT
I WILL PRAY WITH MY SOUL
I WILL PRAY UNIFIED
SPIRIT, SOUL AND BODY "JESUS"

# మృత్యుంజయుడు....

ప|| మరణపు ముళ్ళును - విరచిన యేసు
మృత్యుంజయుడాయనే
మరణమా నీ ముల్లెక్కడ
మరణమా నీ జయమెక్కడ ||మరణపు||

ఇది నా శరీరము - దీనిని తినుడి
ఇది నా రక్తము - దీనిని త్రాగుడి
నిత్య జీవము పొందుడి
నిత్య జీవము పొందుడి ||మరణపు||

సమాధి నిన్ను బంధించలేదు
మరణము నిన్ను శాసించలేదు
మరణ శాసనము నీవే లిఖించి
శాసనమునకు శిక్ష విధించి ||మరణపు||

పునరుత్థానమే – నా నిరీక్షణ
పరిశుద్ధాత్మయే - నా సహవాసం
పరలోకమే నా నిత్యనివాసము
పునరుత్థానుడే మార్గం – మార్గం ||మరణపు||

# దేవుని స్తుతియించుడి....

ప|| దేవుని స్తుతియించుడి - యేసయ్యను స్తుతియించుడి
హల్లెలూయా - హల్లెలూయా
గీతాలతో - సునాదాలతో - గీతాలతో - సునాదాలతో
మహిమాన్వితుని స్తుతియించుడి
మహిమల రాజును స్తుతియించుడి ||దేవుని||

వధియింపబడిన గొఱ్ఱపిల్లయైన
యేసయ్యను- యేసయ్యను
ఇరువది నాలుగు పెద్దలతో - నాలు జీవులతో
కలసి, దేవుని స్తుతియించుడి
యేసయ్యను స్తుతియించుడి ||దేవుని||

ముద్రలు విప్పగల, గొఱ్ఱపిల్లయైన
యేసయ్యను - యేసయ్యను
కోట్లాదికోట్ల దూతలతో - కెరూబు - సెరాపులతో
కలసి, దేవుని స్తుతియించుడి
యేసయ్యను స్తుతియించుడి ||దేవుని||

రక్తము చిందించిన, గొఱ్ఱపిల్లయైన
యేసయ్యను - యేసయ్యను
వేవేల పరిశుద్ధులతో - కోట్లాది ప్రజలతో
కలసి, దేవుని స్తుతియించుడి
యేసయ్యను స్తుతియించుడి ||దేవుని||

# నా ప్రాణ ప్రియుడా...

ప॥ నా ప్రాణ ప్రియుడా - నా యేసురాజా
నా ప్రాణ నాధుడా - నా యేసు రాజా
రాజులకు రాజవు - ప్రభువులకు ప్రభుడవు
రానైయున్న నారాజవు - రానైయున్న రారాజవు
యేసు రాజా రాజా . ॥నా ప్రాణ॥

శ్రీ మంతుడవు - సిరిగలవాడవు
అద్వితీయుడవు – అది సంభూతుడవు
నా ప్రాణప్రియుడవు - నా ప్రాణ నాధుడవు యేసురాజా ॥నా ప్రాణ॥

మహోన్నతుడవు - మహిమగల రాజవు
సర్వోన్నతుడవు - సర్వశక్తుడవు
నా ప్రాణ ప్రియుడవు - నా ప్రాణనాధుడవు యేసురాజా. ॥నా ప్రాణ॥

సిలువ రాజవు - ముళ్ళ కిరీటివి
దుధిర ధారివి - పాపపరిహార్థివి
నా ప్రాణ ప్రియుడవు - నా ప్రాణ నాధుడవు - యేసురాజా ॥నా ప్రాణ॥

# ఆశ్చర్యకరుడా....

ప॥ ఆశ్చర్యకరుడా, ఆలోచనకర్త, బలవంతుడైన దేవా
నిత్యుడగు తండ్రి, సమాధానకర్త అధిపతి
నీకే స్తోత్రములు - నీకే స్తోత్రములు

భూమ్యాకాశములు - నీ నోటి మాటల కృతములే
సముద్ర ఆగాధజలములు - నీ నోటి ఊటలే
నీ నోటి మాటలో - నీ నోటి ఊటలో
ఉన్నది ఎంతో మహిమ...
మహిమ ఉన్నది ఎంతో మహిమ ||ఆశ్చర్య||

ఎర్ర సముద్రము నే - ఎండజేసితివే
ఆరిన నేలపై - నీ జనులు నడిపితివే
నీ నోటి మాటలో - నీ నోటి ఊపిరిలో
ఉన్నది ఎంతోమహిమ
మహిమ ఉన్నది ఎంతో మహిమ ||ఆశ్చర్య||

నీ ఆలోచనలు - అతి గంభీరములే
నీ తలంపులు - అతి విస్తారములే
నీ మాటలు నా నోట నుంచి
నీ హస్తపు నీడలో నన్ను దాచి
నీ చిత్తమే నాలో నెరవేర్చినావా
నీ నోటి మాటలో - నీ చేతి నీడలో ఉన్నది ఎంతో మహిమ
మహిమ ఉన్నది ఎంతో మహిమ.... ||ఆశ్చర్య||

# దేవా స్తోత్రం.....

ప॥ దేవా స్తోత్రం - ప్రభువా స్తోత్రం
రాజా స్తోత్రం - యేసయ్యకు స్తోత్రం

దేవాది దేవునికి స్తోత్రం రాజాధి రాజునికి స్తోత్రం
పరమ తండ్రికి స్తోత్రం - పరిశుద్ధ దేవునికి స్తోత్రం
స్తోత్రం - స్తోత్రం - స్తోత్రం - స్తోత్రం ॥దేవా ॥

ఆశ్చర్యకరునికి స్తోత్రం - ఆలోచన కర్తకు స్తోత్రం
సమాధాన కర్తకు స్తోత్రం - శాంతి దూతకు స్తోత్రం
స్తోత్రం - స్తోత్రం - స్తోత్రం - స్తోత్రం ॥దేవా ॥

పాపపరిహర్థికి స్తోత్రం - సిలువ రుధిర ధారికి స్తోత్రం
మా మంచి కాపరికి స్తోత్రం - ఆత్మల కాపరికి స్తోత్రం
స్తోత్రం - స్తోత్రం - స్తోత్రం - స్తోత్రం ॥దేవా ॥

# గొఱ్ఱపిల్లైన యేసయ్యా

ప॥ గొఱ్ఱపిల్లైన యేసయ్యా
కల్వరి సిలువలో బలియాయెనే
నీ కొరకే నా కొరకే - నీ కొరకే నా కొరకే
బలియాయే - వధయాయే

అ.ప: యేసు రక్తం జయం - సిలువ రక్తం జయం
సాతాను క్రియలు - లయం లయం ॥ గొఱ్ఱ॥.

నిర్దోషమైన గొఱ్ఱె పిల్ల ఆ - ఆ - ఆ
నిష్కళంకమైన గొఱ్ఱె పిల్ల ఆ - ఆ - ఆ
చింధించెనే రక్తము – చింధించెనే రక్తము
అమూల్యమైన రక్తము - అమూల్యమైన రక్తము ॥ యేసు రక్తం॥

పాపములు మోసిన గొఱ్ఱపిల్ల ఆ –ఆ - ఆ
శాపములు తీర్చిన గొఱ్ఱపిల్ల –ఆ - ఆ
చింధించెనే రక్తము – చింధించెనే రక్తము
పవిత్రమైన రక్తము - పవిత్రమైన రక్తము ॥యేసు రక్తం॥

సీయోనులో నిలిచిన గొఱ్ఱపిల్ల ఆ - ఆ - ఆ
సింహాసన మెక్కిన గొఱ్ఱెపిల్ల ఆ - ఆ - ఆ
తీర్చునే - తీర్పునూ - తీర్చునే - తీర్పునూ
నిబంధన రక్తములో - నిబంధన రక్తములో ॥యేసు రక్తం॥

# పరలోకమే నా దేశము

ప॥ పరలోకమే నా దేశము - పరలోకమే - నాయిల్లు
పరలోకమే నా నిత్యనివాసం
పరలోకమే నా జీవిత గమ్యమా ॥పరలోక॥

పాపపు జీతం - మరణం - నిత్యమరణం
పాపులలోకం నరకం - నిత్యనరకం
క్రీస్తేసునందు జీవితం – జీవం - నిత్యజీవం ॥పరలోక॥

ఈ లోకంలోనే జీవించిన జీవితం
ప్రయాసములు వ్యర్థములే
క్రీస్తుసునందు నీ జీవించిన జీవితం
పరిపూర్ణం – అది పరమార్థం ॥పరలోక॥

# నీవెంత కాలము...

ప|| నీ వెంత కాలము యేసుని ఎరుగ కుందువు
నీ వెంత కాలము యేసుని కలువ కుందువు
ఓ సోదరా - ఓ సోదరి - ఓ సోదర ఓ సోదరి
నీ వెంతకాలము - యేసుని ఎరుగ కుందువు
హల్లెలూయ - హల్లెలూయ
యేసురక్తమే జయము – సిలువ రక్తమే జయము ॥నీవెంత॥

నీ చింతలలో నీ చెంత చేరియున్నాడు
నీ బాధలలో నీ బరవు మోయనున్నాడు
ప్రయాసపడి భారము మోయు సమస్త జనులారా
నా యొద్దకు రండి విశ్రాంతి నిచ్చెదను
అని అన్నాడు మన యేసయ్యా హల్లెలూయా ॥నీ వెంత॥

నీ రోగంలో నీ రోధన విన్నాడు - నీ వేధనలో నీవేధన విన్నాడు
నేను పొందిన గాయముల ద్వారా - నీకు స్వస్థత అని అన్నాడు
మన యేసయ్య హల్లెలూయా ||నీ వెంత॥

నీ ఆకలికి ఆహారమియ్యనున్నాడు
నీ దప్పికకు దాహమియ్య నున్నాడు
దప్పిగొనిన వారలారా, నీళ్ళ యొద్దకు రండి
రూకలులేని వారలు, వచ్చి భోంచేయుడి
అని అన్నాడు మన యేసయ్య హల్లెలూయా ( 4) ॥నీవెంత॥

నీ జీవితము - నిరాశలతో నిండగ
నీ జీవము - ని స్పృహలతో నిండగ
భయపడకుము - నేను సహాయము చేసెదను
అని అన్నాడు మన యేసయ్యా - హల్లెలూయ ||నీవెంత॥

# Heaven....

Heaven - Heaven - Heaven - I
s my Fathers home - is my Jesus home
Is my eternal home - my home - my home - my home

"Heaven"

My Faith will not fail - my hope will not fade -
I will look unto Jesus - untill my last breath -
breath breath - breath

"Heaven"

I have a Great Faith that Jesus will come back
He will take to me heaven - there I shall be with Jesus
Jesus Jesus - Jesus

"Heaven"

I will sing with saints - I will dance with angles
I will sing and will dance - I will live with Jesus
Jesus Jesus - Jesus

"Heaven"

# 'O' God....

O God-my God - O God my God

God of Abraham - God of Isac

God of Jacob - God of Mine "O God"

You are the God of Love

that love edures for ever and ever ‘'

By the Holy Spirit - Shed they Love in to my heart "O God"

You are the God of Comfort

and comforts broken hearts

By the Holy sprits shed - thy comfort into my heart "O God"

You are the God of Peace

that peace lives for ever and ever

By the Holy Spirit - Shed thy peace into my Heart "O God"

# కోట్లాది కోట్ల....

ప|| కోట్లాది కోట్ల స్తోత్రములు - కోట్లాది కోట్ల స్తోత్రములు
తండ్రియైన దేవునికి - కుమారుడైన యేసయ్యకు
పరిశుద్ధాత్మ దేవునికి
త్రిత్వములో ఏకత్వమైన - త్రియేక దేవునికి ||కోట్లాది||

ఆపత్కాలములో - నాకు ఆశ్రయమైతివి
శోధన కాలములో - నాకు ఇమ్మానుయేలువైతివి
ఏమిచ్చి నీ ఋణము చెల్లింతును - దేవా
అందుకో నా స్తోత్రములు - కోట్లాది కోట్లు స్తోత్రములు || కోట్లాది||

వేదన కాలములో - నాకు ఎబినేజరు వైతివి
సీయోనులో నుండి నన్నాదు కొంటివి
ఏమిచ్చి నీ ఋణము చెల్లింతును – దేవా
అందుకో నా స్తోత్రములు - కోట్లాది కోట్ల స్తోత్రములు ||కోట్లాది||

కష్టకాలములో - నాకు యెహోవా నిస్సి వైతివి
హెర్మోను మంచువలే - నా మీద నిలచితివి
ఏమిచ్చి నీ ఋణము - చెల్లింతును - దేవా
అందుకో నా స్తోత్రములు - కోట్లాది కోట్ల స్తోత్రములు ||కోట్లాది||

# వచ్చాడయ్యా.....

ప॥ వచ్చాడయ్యా - యేసయ్య - తెచ్చాడెన్నో దీవెనలు - దీవెనలు
దీవెనలు ..దీవెనలు..దీవెనలు..దీవెనలు..
నా జీవితంలో - నూతన దీవెనలెన్నెన్నో
తెచ్చాడు - నాకు ఇచ్చాడు ॥వచ్చాడయ్యా।

నేను మొదట కొద్దిగా నుండిన
తుదకు మహాభివృద్ధి నొందించెను
అత్యధిక మేల్లులతో - తృప్తి పరచెను నన్ను
నా జీవితంలో - నూతన దీవెనలెన్నెనో
తెచ్చాడు - నాకు ఇచ్చాడు ॥వచ్చాడయ్యా।

నా సరిహద్దులన్నియు - విస్తరింప జేసెనుగా
ప్రవస్త రత్నాలవంటి – సహచరుల నిచ్చెనుగా
మరుగైన ధనమును – నిధులుగా నాకిచ్చి
నా జీవితంలో - నూతన దీవెనలెన్నెన్నో
తెచ్చాడు - నాకు ఇచ్చాడు ॥వచ్చాడయ్యా।

పరిశుద్ధాత్మను నా మీద నుంచెనుగా
ఆత్మఫలముతో - నన్ను నింపెనుగా
ఆత్మవరములు నాకిచ్చి – నూతన సేవను నాకొసగి
నా జీవితంలో - నూతన దీవెనలెన్నెన్నో
తెచ్చాడు - నాకు ఇచ్చాడు ॥వచ్చాడయ్యా।

# ఎక్కలేనంత

ప|| ఎక్కలేనంత ఎత్తైన శిఖరము - నన్ను ఎక్కించుము
యేసయ్య - నన్ను ఎక్కించుము
మక్కువతో - నీ హస్తము చాచి
మక్కువతో - నీ అక్కున చేర్చి
యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా ॥ఎక్కలే॥

నా జీవితము - నీ పాదపూజామయం
నీ సన్నిధిలో - ప్రార్థన మయము
ప్రార్థన శిఖరము మెక్కించుము - ప్రార్థన శిఖరము ఎక్కించుము
ప్రార్థన శిఖరము మెక్కించుము ॥ఎక్కల
యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా

నా జీవనము.... నీ దయదాక్షిణ్యము
నీ సముఖములో.... సమర్పణమయము
సమర్పణ శిఖరమెక్కించుము
యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా ॥ఎక్కలే॥

కేరుబును... నే కాలేను
సెరాపును - అసలేకాను
సేవాశిఖరమెక్కించుము - సేవా శిఖరమెక్కించుము
సేవా శిఖరమెక్కించుము
యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా ॥ఎక్కలే॥

# ఋణము

ప॥ యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా
తీర్చలేనయ్యా - తీర్చలేనయ్యా
ఋణమునూ..తీర్చలేనయ్యా ॥యేసయ్యా॥

నా ఋణపత్రాన్ని - మేకులతో దిగగొట్టావయ్యా
నా అతిక్రమాలన్నియూ - ఎత్తి వేసావయ్యా
యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా ॥యేసయ్యా॥

నా శాపములన్నియు - మ్రాను మీద వ్రేలాడ దీసావయ్యా
నా పాపములన్నియు...నీ రక్త అగాధ
జలములలో దాచావయ్యా యేసయ్యా. ii4ii ॥యేసయ్యా॥

నా రోగములన్నియు - నీ గాయములచే తుడిచావయ్యా
నాకు శుభమని..చెప్పావయ్యా
యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా - యేసయ్యా ॥యేసయ్యా॥

# ఆనందం

ప॥ ఆనందం - ఆనందం - నాకెంతో ఆనందం
యేసయ్య నిన్ను స్తుతియించుట
యేసయ్య నిన్ను ఘనపరచుట

అ.ప.॥ నా ప్రాణమునకు ఆనందం నా ఆత్మకెంతో ఆనందం
యేసయ్యా నిన్ను స్తుతియించుట - నిన్ను ఘనపరచుట ||ఆనందం॥

దేవాది దేవుడవు - రాజాధిరాజవు
కర్తాది - కర్తవు - సృష్టికర్తవు
నీవు తప్ప వేరే దేవుడు - లేనే లేడు
నాకు దేవుడవు - మంచి దేవుడవు ॥యేసయ్యా॥ ॥ఆనందం||

వాక్కునిచ్చిన దేవుడవు - వాగ్ధాన మిచ్చిన దేవుడవు
నీవు తప్ప రక్షకుడు - వేరెవ్వరు లేరు
నాకు దేవుడవు - నిజ దేవుడవు ||యేసయ్యా|| ||ఆనందం|

|
రానైయున్న దేవుడవు - రాజ్యానిచ్చే దేవుడవు
నీవు తప్ప నిరీక్షణ కర్త - వేరెవ్వరు లేరు
నాకు దేవుడవు - నిత్యదేవుడవు ||యేసయ్యా|| ||ఆనందం||

# సమస్తము నీవయ్యా....

ప॥ యేసయ్యా...సమస్తము - నీవయ్యా
నా...సర్వము నీవయ్యా
చాలిన దేవుడయ్యా...నీ కృప చాలునయ్యా
యేసయ్యా...యేసయ్యా...నా యేసయ్యా. .||నీ కృప||

శాశ్వత ప్రేమతో ప్రేమించినావు
విడువని కృపలో - నన్నుంచినావు
నీ ప్రేమ ఔన్నత్యమే - నన్ను బ్రతికించెనయ్యా
యేసయ్యా...యేసయ్యా...నా యేసయ్యా.. ||నీ కృప||

కల్వరి ప్రేమతో - నన్నాదు కొన్నావు
నీ రుధిర ధారలతో నను కడిగి వేసావు
నీ కృప వాత్సల్యమే - నన్ను రక్షించెనయ్యా
యేసయ్యా...యేసయ్యా...నా యేసయ్యా... ||నీ కృప||

మధుర ప్రేమతో నను నింపినావు
మదిని శాంతిని - నెలకొల్పినావు
నీ కరుణ ఔధార్యమే - నన్ను స్థిరపరచెనయ్యా
యేసయ్యా...యేసయ్యా...నా యేసయ్యా... ||నీ కృప||

# స్తోత్రమయా....

ప|| స్తోత్రమయా - స్తోత్రమయా - పరలోక దేవా - స్తోత్రమయా
భూమి నీది - ఆకాశము నీది - యెరూషలేము నీ పట్టణము
నీ జనులందరు నిను స్తుతియించగ
స్తోత్రము చెల్లింతునయ్యా ||స్తోత్రము||

ఆహారము నిచ్చి - పానము నిచ్చి
పోషించుచున్న - పరలోక తండ్రి
జీవము నిచ్చి - సమృద్ధిగా నిచ్చి
నడిపించుచున్న - నా యేసయ్యా ||స్తోత్రము||

నీ ప్రేమకు ప్రతిగా - నీ కుమారునిపంపి
బలి అర్పించిన - పరలోక తండ్రి
నశించిన వాని - వెదకి రక్షించి
రక్షణ నిచ్చిన - నా యేసయ్యా ||స్తోత్రము||

అడుగు ప్రతివానికి – ఆత్మను పంపి
ఆదరణనిచ్చిన – పరలోక తండ్రి
వాగ్ధానము నిచ్చి - నెరవేర్పు కొరకై
రానైయున్న నా యేసయ్యా ||స్తోత్రము||

# రాజా - రాజా

ప॥ రాజా - రాజా - యేసురాజ - నీ పిల్లలం
నీ తోడి వారసులం
స్తుతియింతుము - ఘనపరతుము
నోరారా - నిను మనసారా ॥ రాజా॥

పచ్చిక బయళ్ళలో - మేపెదవు
శాశ్వత జలములు - త్రాపెదవు
ఉన్నత శిఖరలెక్కింతువు
ఉన్నత స్థలములు ఏర్పరతువు ॥ రాజా॥

పరమున ఆసీనుడయ్యెదవు
పరలోక రాజ్యము మాకిత్తువు
సింహాసనముపై కూర్చుందువు
బహుమానమెలెన్నో మాకిత్తువు ॥ రాజా॥

మా గొఱ్ఱపిల్లతో వివాహము
పరలోకమందును జరుగును
ఆర్భాటముతో దిగివత్తువు
వెయ్యేండ్లు పాలన చేయదవు ॥ రాజా॥

# జీవాహారము నీవే....

ప॥ జీవాహారము నీవే - యేసయ్యా
జీవపు రొట్టియు నీవే - నీవే
అది పులియనిది - చెడిపోనిది
పునరుత్థానము చెందినది
పునరుజ్జీవము నిచ్చినది ॥జీవాహారము॥

కానాను యాత్రలో దేవా - నీ ప్రజలు ఇశ్రాయేలీయులు
తిని నాకెంతో మన్నాను - అయినను చనిపోయిరి
కానానులో చేరకనే - కానానులో చేరకనే ॥జీవాహారము॥

సీయోను యాత్రలో దేవా
నీ ప్రజలు నిజ ఇశ్రాయేలీయులు
తిని నారెంతో నీ శరీరము నిత్య రాజ్యములో – చేరుటకై . ॥జీవాహారము॥

# దేవుని గొఱ్ఱపిల్ల...

ప॥ ఇదిగో - దేవుని గొఱ్ఱపిల్ల
భూమికి పునాధులు వేయక మునుపే
వధింపబడిన గొఱ్ఱపిల్ల, గొఱ్ఱపిల్ల ॥ఇదిగో॥

పాప పరిహార్థబలిగా
అపరాధ పరిహార్థ బలిగా
యెహోవా పస్కాబలిగా
బలియైన గొఱ్ఱపిల్ల, గొఱ్ఱపిల్ల ॥ఇదిగో॥

ముద్రలు విప్పె గొఱ్ఱపిల్ల
ఉగ్రతతెచ్చే గొఱ్ఱపిల్ల
సాతానుని జయించే గొఱ్ఱెపిల్ల
శాంతినొసగే గొఱ్ఱపిల్ల, గొఱ్ఱపిల్ల, గొఱ్ఱపిల్ల, గొఱ్ఱెపిల్ల, ॥ఇదిగో॥

జీవ గ్రంథమున్న గొఱ్ఱపిల్ల
నిత్య రాజ్యమిచ్చే గొఱ్ఱెపిల్ల
తీర్పు తీర్చే గొఱ్ఱెపిల్ల
దేవుడైయున్న గొఱ్ఱెపిల్ల, గొఱ్ఱపిల్ల, గొఱ్ఱపిల్ల, ॥ఇదిగో॥

# కృతజ్ఞతాస్తుతి

ప॥ కృతజ్ఞతాస్తుతి చెల్లించుచు - కృతజ్ఞతార్పణలర్పింతును
నీవు చేసిన మేళ్ళులకై - నీవు చేసిన ఉపకారములకై
యేసయ్యా...కృతజ్ఞతాస్తుతి చెల్లించుచు
కృతజ్ఞతార్పణలర్పింతును
దేవ.. దేవా... నా దేవ...

||కృతజ్ఞతా||

నీవు ఇచ్చిన రక్షణ - ఎంత విలువైనది
నీవు చేసిన త్యాగము - ఎంత గొప్పది
ఎవ్వరు చేయలేని రక్షణ కార్యము
నీవు చేసి ముగించినందుకు యేసయ్యా... ||కృతజ్ఞతా||

ఆపదలలో నన్నంటి యుండి
ఆశ్రయదుర్గమైనందుకు (
)మరణ నిద్రలో దిగజారినపుడు -
రక్షణ శైలమైనందుకు యేసయ్యా.... ||కృతజ్ఞతా||

ఈలోక సంద్రములో - నేమునిగి పోకుండునట్లు
నా నావకు నీవు నావికుడవై -
నన్ను నడిపించు చున్నందుకు ) యేసయ్యా... ||కృతజ్ఞతా||

# జీవముగల

ప॥ జీవముగల దేవుని యందు నా నిరీక్షణ
సిగ్గుపరచబడదు - సిగ్గుపరచబడదు
ఎన్నటెన్నటికి - ఎన్నటెన్నటికి
హల్లెలూయా - ఆమేన్ - హల్లెలూయా
ఆమేన్ - హల్లెలూయామేన్ ||జీవము||

యేసయ్యా...నీ వైపు చూచు నాకన్నులు
లజ్జింపనియ్యవు – లజ్జింపనియ్యవు - ఎన్నటెన్నటికి ||జీవము||

యేసయ్యా...నీవైపు చాచిన చేతులు
సహాయమెందును సుహాయమెందును ఎన్నటెన్నటికి . ||జీవము||

యేసయ్యా - నీ వైపు త్రిప్పి నా హృదయంలో - జీవజలధారలు
ఉప్పొంగి పారును ఎన్నటెన్నటికి
హల్లెలూయా ఆమేన్ - హల్లెలూయా ఆమేన్
హల్లెలూయా ఆమేన్ ||జీవము||

# ఆరాధింతును

ప॥ ఆరాధింతును - నేనారాధింతును - యేసయ్య నామములో
ఆత్మతో ఆరాధింతును
సత్యముతో ఆరాధింతును పరిశుద్ధాత్మలో ఆరాధింతును
ఆమేన్ - ఆమేన్ - ఆమేన్ ॥ఆరాధింతును॥

పరలోక తండ్రిని ఆరాధింతును
పరిశుద్ధ తండ్రిని ఆరాధింతును
పరిపూర్ణతండ్రిని ఆరాధింతును - సంపూర్ణుడైన తండ్రిని
ఆరాధింతును ఆమేన్ - ఆమేన్ - ఆమేన్ ||ఆరాధింతును॥

నీతి స్వరూపుని ఆరాధింతును
నిత్యుడగు తండ్రిని ఆరాధింతును
సత్యస్వరూపుని ఆరాధింతును
సాక్షి యై యున్న తండ్రిని - ఆరాధింతును
ఆమేన్ - ఆమేన్ - ఆమేన్ ||ఆరాధింతు॥

రహస్యమందున్న తండ్రిని ఆరాధింతును
జ్యోతిర్మయుడగు తండ్రిని ఆరాధింతును
మహిమగల తండ్రిని ఆరాధింతును
మహిమలో చేర్చే తండ్రిని ఆరాధింతును
ఆమేన్ - ఆమేన్ - ఆమేన్ ||ఆరాధింతు||

# సర్వాధికారి....

ప॥ సర్వాధికారి - సర్వాంతర్యామి
సర్వశక్తిగల - సత్య స్వరూపుడా
స్తుతి స్తోత్రము నీకే చెల్లింతునయ్యా

నీ దర్శన భాగ్యము - నా జీవితానికి సౌభాగ్యము
నీవులేని - క్షణము - నాకొకయుగము - యేసయ్యా
నీకన్నుల ఎదుట - నే ఆడిపాడి నిను స్తుతించెద ||సర్వాధి||

నీ పిలుపు మాధుర్యము నా ప్రాణానికి ఆధారము
నీ స్వరము నిననిక్షణము - నామదిలో విశాదము
యేసయ్యా నీ సన్నిధిలో - నే ఆడిపాడి నిను కీర్తించెద ॥సర్వధి॥

నీ ముఖ శోభాతిశయము -
నా ఆత్మకు అతిశయము
నీ ఆత్మలేని క్షణము
నా హృదిలో అగాధము - యేసయ్యా - నీ ఆత్మతో కలసి
నే ఆడిపాడి నిను మహిమ పరచెద ॥సర్వధి॥

# నీ రూప

ప॥ యేసయ్యా..నీ రూప సౌందర్యము
నీ రూప సౌందర్యము
శతకోటి కాంతి పుంజముల ప్రాకాశము ॥యేసయ్యా॥

అగ్నిలో పుటము వేయబడిన
అపరంజి పోలిన పాదములు - నీ పాదములు
అగ్నిజ్వాలల పోలిన నేత్రములు - నీ నేత్రములు
చూచి నా కన్నులు - ధన్యకరమాయెనే ॥యేసయ్యా॥

సూర్యుని మించిన తేజస్సుతో ప్రకాశించే ముఖము
నీ ముఖము
హిమమంత దవళముగా - ఉన్నిని పోలిన కేశములు
నీ శిరోజములు
చూచినా కన్నులు - ధన్యకరమాయెనే ॥యేసయ్యా॥

సూర్యకాంత - పద్మరాగములను
పోలిన రూపము - నీ స్వరూపము
మనుష్య కుమారునిగా – దర్శనమిచ్చిన దేవుడవు
నా దేవుడవు చూచి నాకన్నులు
ధన్యకరమాయెనే ॥యేసయ్యా॥

# యేసుదేవా

పఽ॥ దేవా దేవా యేసుదేవా - యేసుదేవా
నన్ను ప్రేమించితివా - నాకై ప్రాణమిచ్చితివా
మృత్యుంజయుడై - మూడవ రోజున - తిరిగి లేచితివా ॥దేవ॥

కన్నీటి లోయలలో - కష్టాల కడలిలో
సాతాను తరుము - వేళలలో
తోడైయున్న – యేసేదేవా - దేవా ॥దేవ॥

మెట్టలు నాపై తత్తరిల్లగా
పర్వతములు నాపై వ్రుళ్ళిపడగా
భయదోళన వేళలలో
తోడైయున్న యేసుదేవా - దేవా ॥దేవ॥

ఈలోక సముద్రం ఉప్పొంగగా
సునామి వలె నాపై గుప్పించగా
నిమ్మళ పరచిన దేవా
నెమ్మది నిచ్చిన దేవా – దేవా ॥దేవ॥

# నిన్ను ప్రేమించుచున్నాను...

తండ్రి నిన్ను ప్రేమించుచున్నాను
నిన్ను పూజించుచున్నాను
నీ నామము ఘనపరతును
నీ నామము మహిమ పరతున్
ఈ లోక మంతా ప్రకటింతును
హల్లెలూయ ఆమేన్

యేసు నిన్ను ప్రేమించుచున్నాను
నిన్ను పూజించుచున్నాను
నీ నామము ఘనపరతును
నీ నామము మహిమ పరతున
ఈ లోకమంతా ప్రకటింతును
హల్లెలూయా ఆమేన్

పరిశుద్ధాత్మ నిన్ను ప్రేమించుచున్నాను
నిన్ను పూజించుచున్నాను
నీ నామము ఘనపరతును
నీ నామము మహిమ పరతున
ఈ లోకమంతా ప్రకటింతును

హల్లెలూయ ఆమేన్

# అల్లెలూయ స్తుతిపాడెద...

ప॥ అల్లెలూయ స్తుతిపాడెద - అద్వితీయ దేవునికి
రాజుల రాజు ప్రభువుల ప్రభువు
రానైయున్న - క్రీస్తు రాజుకు
హల్లెలూయ - హల్లెలూయ - హల్లెలూయని నేపాడెద
నే ఆడెద - నే ఆడిపాడి నాట్యమాడెద ||అల్లెలూయ||

ప్రాచీన స్థితిమరచి - పాపపు స్థితి విడచి
నీవన స్థితి నొంది - నవీన హృదయంలో
నే ఆడెద నే పాడెద - నే ఆడిపాడి నాట్యమాడెద ||అల్లెలూయ||

శరీర యేశ్చను విడచి - ఆత్మేచ్చను పొంది
మానవ స్వభావము విడచి - దైవ స్వభావము పొంది
నే ఆడెద నే పాడెద - నే ఆడిపాడి నాట్యమాడెద ||అల్లెలూయ||

నూతన యెరూషలేము - నాకై నిర్మితము
నూతన జీవము నొంది - నూతన సృష్టి మారి
నే ఆడెద నే పాడెద - నే ఆడిపాడి నాట్యమాడెద ||అల్లెలూయ||

# అంతా నీవేనయ్యా....

ప|| యేసయ్యా - యేసయ్యా - అంతా నీవేనయ్యా
జగమంతా నీవేనయ్యా - స్తుతి స్తోత్రం నీకేనయ్యా
మహిమంతా నీవేనయ్యా ||యేసయ్యా||

నా శాపముకై - నీవు సిలువలో వ్రేలాడితివయ్యా
నా పాపముకై - నీవు సిలువలో మరణించావయ్యా
నీ ఋణము తీర్చుటకై - నేనేమి చెల్లింతునయ్యా
ఆత్మతో - సత్యముతో - నిన్నారాధింతునయ్యా ||యేసయ్యా||

నీ రక్తముచే - నను విమోచించాయ్యా
నీ కృప చేత - నను రక్షించావయ్యా
నీ ఋణము తీర్చుటకై - నేనేమి నీకిత్తునయ్యా
విరిగి నలిగిన హృదయముతో నిన్నారాధింతునయ్యా ||యేసయ్యా||

నీ ఆత్మచే - నన్నాదరించావయ్యా
నీ బోధలచే - నన్ను మనిషిగా మార్చావయ్యా
నీ ఋణము - తీర్చుటకై - నేనేమి అర్పింతునయ్యా
పరిశుద్ధతతో, పరిపూర్ణతతో - నిన్నారాధింతునయ్యా ||యేసయ్యా||

# నన్ను మరువని దేవా....

ప॥ ఎడబాయని నీకృపలో - విడువ నీ ప్రేమలో
నన్ను మరువని దేవా - నన్ను విడువని దేవా
స్తుతులు - స్తోత్రములు - నీకై చెల్లింతునాయేసువా ||ఎడబాయని||

నా కన్నీళ్ళు - నీ పాదములకు అభిషేకతైలము
నా హృదయము - నీ పాదములకు పాద పీఠము
నా అంతరంగములో - స్తుతుల సింహాసనము నీకే ప్రభువా
స్తుతులు స్తోత్రములు నీకే చెల్లింతు నా యేసువా ॥ఎడబాయని॥

నా జీవిత కాలము - నీ సిలువ సేవకు నైవేద్యము
నా బ్రతుకు దినములు - నీ సిలువ రక్తపు సంకేతము
నా..అంతరంగములో - సిలువ సింహాసనము నీకే ప్రభువా
స్తుతులు స్తోత్రములు నీకే చెల్లింతు నాయేసువా ||ఎడబాయని|

# ఆరాధన

ఆరాధన - ఆరాధన నీకే యేసురాజ
ఆరాధన - ఆరాధన - ఆరాధన నీకే యేసురాజ
యేసురాజా - యేసురాజా ||ఆరాధన||

అ.పసర్వాధికారి, సర్వలోక నాధుడా
సత్య స్వరూపుడ, సర్వాంతర్యామి

నామములకన్నా పై నామము - హెచ్చైన నామము
నీ నామము భూమియందైనను - ఆకాశమందైనను
నీ నామములోనే - రక్షణ ||ఆరాధన||

హేబేలు రక్త ప్రోక్షణపలుకన్నా - నీ రక్త ప్రోక్షణ పలుకుమిన్న
భూమి యందైననూ - ఆకాశమందైనను
నీ నామములోనే - రక్షణ ||ఆరాధన||

అధికారులపై అధికారము - మిన్నైనది నీ అధికారము
భూమియందైనను – ఆకాశమందైనను
నీ ఆధిపత్యము - తీర్పు తీర్చున్ ||ఆరాధన||

# భారతదేశం - నా దేశం...

ప|| భారతదేశం - నా దేశం - నాయేసు ప్రేమించిన దేశం
భారత ప్రజలు దేవుని ప్రజలు - యేసు సర్వప్రజానీకం
ప్రార్థించుడి - ప్రార్థించుడి - ప్రార్థించుడి ||భారత||

ఏ ఒక్క ఆత్మైన నశియింపక
నిత్యాగ్ని గుండములో పడవేయక
కాపాడుదేవా - కాపాడుదేవా - అని ప్రార్థించుడి
ప్రార్థించుడి - ప్రార్థించుడి - ప్రార్థించుడి ||భారత||

గంగా, యమున, బ్రహ్మపుత్రాది నదులు
జీవజల నదులై ప్రవహించాలని
నాదేశం సస్యశామల మవ్వాలని
ప్రార్థించుడి - ప్రార్థించుడి - ప్రార్థించుడి ||భారత||

ఏకులమైన, ఏ మతమై, ఏ జాతైన, ఏ వర్ణమైనా
నిజ దేవుని ఎరిగి, నిజరక్షకుని నెరిగి - ఆరాధించాలని
ప్రార్థించుడి - ప్రార్థించుడి - ప్రార్థించుడి ||భారత||

# స్తోత్రబలి - నీకే యేసయ్యా

ప|| స్తోత్రబలి - స్తోత్రబలి నీకే యేసయ్యా
దహనబలి - దహనబలి - నీకే యేసయ్యా
నీకే యేసయ్యా - నీకే యేసయ్యా
అబ్రాహాము దేవా - ఇస్సాకు దేవా
యాకోబు దేవ - నాకు దేవా ||స్తోత్రబలి||

పరిశుద్ధమైన హేబేలు - విస్వాసమును బట్టి
శ్రేష్టమైన బలియిచ్చెగా - శ్రేష్టమైన బలియిచ్చెగా
నీకు బలియిచ్చెగా.... ||స్తోత్రబలి||

పితరుడైన అబ్రహాము - విశ్వాసమును బట్టి
ఇస్సాకునే బలియిచ్చెగా - ఇస్సాకునే బలియిచ్చెగా
నీకు బలియిచ్చెగా.... ||స్తోత్రబలి||

సజీవ యాగముగా నా శరీరము సమర్పించి
ఉన్నతమైన బలియిచ్చెదా - ఉన్నతమైన బలియిచ్చెదా
నీకు బలియిచ్చెదా... ||స్తోత్రబలి||

# యేసయ్యా - ఎంతమంచి....

ప|| యేసయ్యా - యేసయ్యా - నా యేసయ్యా
ఎంతమంచి దేవుడవు నీవయ్యా
నీ జాలి - నీ కనికరము - అబ్బ చాలయ్యా
చాలయ్యా - చాలయ్యా ||యేసయ్యా||

నా యూనుపాలిమేరలో - విధవరాలు ఏడ్పు విన్నావయ్యా
కనికరమే చూపావయ్యా - ఏడ్వద్దమ్మా అని అన్నావయ్యా
చిన్నవాడా - లెమ్మన్నావయ్యా
నీ జాలి - నీ కనికరము అబ్బ చాలయ్యా
చాలయ్యా - చాలయ్యా ||యేసయ్యా||

అద్దరికి వెళ్ళినప్పుడు - అధికారి గోడును విన్నావయ్యా
దయనే చూపావయ్యా - ధైర్యముగా వుండమన్నావయ్యా
చిన్నదానా - లెమ్మనావయ్యా
నీ జాలి - నీ కనికరము - అబ్బ చాలయ్యా ||యేసయ్యా||
చాలయ్యా - చాలయ్యా

బేతేని గ్రామములో - బ్రద్ధలైన హృదయాలు చూచావయ్యా
ఆత్మలో మూల్గావయ్యా - కన్నీరెంతో కార్చావయ్యా
లాజరు - బయటకురా - అని పిలిచావయ్యా
నీ జాలి - నీకనికరము - అబ్బ చాలయ్యా
చాలయ్యా - చాలయ్యా ||యేసయ్యా||

# నా హృదయము - నీకిచ్చెద....

ప|| నా హృదయము నీకిచ్చెద - నా ప్రియ యేసు ప్రభూ
నా హృదయాంతరంగములో - నీ రూపు ప్రతిష్ఠించుమా
కృప చూపుమయా - కృపచూపుమయా - నీ కృప చూపుమయా
దావీదుకు చూపిన - శాశ్వత - కృపచూపుమా ||నా హృదయము||

నూతన హృదయము నాకిచ్చి
నూతన జీవము నాకొసగి
నీ అరచేతిలో నను చెక్కి నీ రూపునకు మార్చుమయా
ఆశీర్వదించుమయ్య.... నన్ను ఆశీర్వదించుమయా ||నా హృదయము||

నూతన ఆలోచనలు - నూతన తలంపులు
నవ్యనూతనముగా - నాలో నీవు పుట్టించి
స్థిరపరచుమయా.. నన్ను స్థిరపరచుమయా.... ||నా హృదయము||

నూతన అభిషేకం - నూతన వరములు
నిత్యము నాలో - వుంచెదనని
నిత్య నిబంధన చేయుమయా
అభిషేకించుమయా నన్ను అభిషేకించుమయా ||నా హృదయము||

# నాకాపరి

ప|| నాకాపరి - నా యజమానుడా - నా దేవా నా యేసయ్యా
అందుకో నా స్తుతులు - నీకే స్తుతి స్తోత్రములు
నీకే స్తుతి స్తోత్రములు ||కాపరి||

మంచి కాపరివి నా మంచి కాపరివి
కంచ వేసితివి నను మందలో చేర్చితివి
మంచి మేతిచ్చి - నను మంచిగ పెంచితివి
అందుకో నా స్తుతులు - అందుకో నా స్తుతులు
నీకే స్తుతి స్తోత్రములు..నీకే స్తుతి స్తోత్రములు ||కాపరి||

మంచి యజమానుడవు నా మంచి యజమానుడవు
మంచి నేలలో - నను మంచి విత్తనముగ ఎంచి
నీ మంచి చేతితో విత్తితివి
నను మంచి మొక్కగ పెంచితివి
అందుకో నా స్తుతులు - అందుకో నా స్తుతులు
నీకే స్తుతి స్తోత్రములు..నీకే స్తుతి స్తోత్రములు ||కాపరి||

మంచి దేవుడవు - నా మంచి దేవుడవు
మంచి యీవులనిచ్చి - నను మంచిగ దీవించి
నీమంచి దేశములో - నను మంచిగ చేర్చెదవు
అందుకే నా స్తుతులు - అందుకో నా స్తుతులు
నీకే స్తుతి స్తోత్రములు...నీకే స్తుతి స్తోత్రములు ||కాపరి||

# నీ పొలము

ప॥ నీ పొలములోనే యేసయ్యా - పనిచేసెద
కుడికి గాని, ఎడమకు గాని తొట్రిల్లక
నీ స్వరము వినుచు
నీ పొలములోనే పనిచేసెద ||నీ పొలము॥

అనుదినము నేను రిక్తుడనై....
నీ సిలువ విలువను
సువార్తగా ప్రకటించెద ||నీ పొలము॥

నీ రుధిరధారలు
నా హృదిలో రక్తపుటేరులై
ప్రవహించు చుండగా
నీ సిలువ మేడిని పట్టుకొని ||నీ పొలము॥

# స్తోత్రములు

ప॥ స్తోత్రములు - స్తోత్రములు - దేవా నీకే స్తోత్రములు
యేసురాజా నీకే స్తోత్రములు
హల్లెలూయా - హల్లెలూయా

ఆరణ్య యాత్రలో - మోషేకు తోడైతివి
నీ జనులమధ్యలో - నీ ఆత్మ నుంచితివి
పగలు మేఘస్థంభముగా - రాత్రి అగ్ని స్తంభముగా
నిలిచితివి - నీవు నడిపితివి - దేవా స్తోత్రములు
స్తోత్రములు – దేవా నీకే స్తోత్రములు
యేసురాజా నీకే స్తోత్రములు ||స్తోత్రములు||

సింహాల బోనులో - దానియేలుకు తోడైతివి
ఖడ్గ జ్వాలలతో - సింహాల ఎదుటి నిలచితివి
దర్యావేషునకు - ధన్యత నిచ్చితివి
నిలచితివి - రక్షించితివి ||నీ పాలము॥

ఆ అగ్నిగుండములో - అబెద్న గోలుకు
తోడై నిలచితివి - మహిమ చూపితివి
నెబుకద్నేజరకు - కన్నులు తెరచితివి
నిలచితివి కన్నులు తెరచితివి ||నీ పాలము॥

శోధన వేధనలో - నాకు తోడైతివి
న్యాయ స్థానములో - నా పక్షమున నిలచితివి
నన్ను విడిపించుతివి - క్షేమము నా కొసగితివి
నిలచితివి - విడిపించుతివి ||నీ పాలము॥

# నాలోని దీపము...

ప|| నాలోని దీపము - వెలిగించినావు
నాలోని చీకటి - తొలగించినావు
నిన్నే ఆరాధింతు - నిన్నే కీర్తింతును
నీవు చేసిన మేళ్ళులూ..తలపోయుచు జీవింతును ||నాలోని||

కొండతేనెతో - నన్ను తృప్తి పరచుచున్నావు
బండనుండి నూనె నాకై - ప్రవహింప జేసితివి
నా అడుగులు స్థిరపరచి నా శ్రమలన్నిటిని నాట్యముగా మార్చితివి
నిన్నే ఆరాధింతు - నిన్నే కీర్తింతును…
నీవు చేసిన మేళ్ళులూ..తలపోయుచు జీవింతును ||నాలోని||

ముదిమి వచ్చువరకు నన్ను ఎత్తుకొనుచున్నావు
బలమైన నీ హస్తములో - నన్ను దాచి వుంచావు
నా ఆపదలన్నిటిలో - నాదాగుచోటు నీవైనావు
నిన్నే ఆరాధింతు - నిన్నే కీర్తింతును
నీవు చేసిన మేళ్ళులూ..తలపోయుచు జీవింతును ||నాలోని||

యెహోవా నీ యందు - నను ఆనందింప జేసెదవు
ఉన్నత స్థలములపై నన్ను ఎక్కించెదవు
యాకోబు స్వాస్థ్యము - నన్ను అనుభవింపజేసెదవు
శాశ్వత శోభాతిశయముగా - నన్ను నీవు మార్చెదవు
నిన్నే ఆరాధింతు - నిన్నే కీర్తింతును
నీవు చేసిన మేళ్ళులూ..తలపోయుచు జీవింతును . ||నాలోని||

# ఓ...యేసయ్యా

ఓ...యేసయ్యా - ఓ..యేస్యేయ్యా
కన్నులు తెరచిన నీవే - కన్నులు మూసిన నీవే
ఈ చిన్ని హృదయములో నీవే - నీవే - నీవే - నీవే - నీవే ||ఓ యేసయ్యా||

నీటి వాగుల కొరకు దుప్పి ఆసించునట్లు
నీ కొరకు నాప్రాణము ఆశపడుచున్నది
అనుదినము - అనుక్షణము
ప్రతి దినము - ప్రతిక్షణము
ఆశపడుచున్నది - దప్పిగొను చున్నది ||ఓ...యేసయ్యా||

విస్తార జలప్రవాహము వలె
సముద్ర అగాధ జలములవలె
ఘోషించుచున్నది – ధ్వనించుచున్నది
అనుదినము - అనుక్షణము
ఘోషించుచున్నది – ధ్వనించుచున్నది ||ఓ...యేసయ్యా||

ఎడారిలో ఒయాసిస్సు కోసం
పరిగిడుచున్న ఎడారి ఓడవలె
పరిగిడుచున్నది - గురివొద్దకే - నాయేసునొద్దకే
అనుదినము అనుక్షణము - ప్రతి దినము - ప్రతిక్షణము
పరిగిడుచున్నది - గురివొద్దకే - నా యేసువొద్దకే ||ఓ.యేసయ్యా||

# యేసయ్యా - నా ప్రాణ ప్రియుడా

ప॥ యేసయ్యా - నా ప్రాణ ప్రియుడా
నా ప్రాణానికి ఇష్టుడా
ఎమైన నమ్మదగిన దేవా - నీవింతైనా నమ్మదగిన దేవా ॥యేసయ్యా॥

నిను నమ్మిన ప్రవక్తలు - నిత్యము నీలో జీవించిరి
అడవులలో సహితము – ఆహారమిచ్చి పోషించితివి
పరిశుద్ధ జనములో చేరిరి – పరలోక నివాసులైయిరి ॥యేసయ్యా॥

నిను నమ్మిన రాజులు - రాజ్యములే జయించిరి
మరణ లోయలలో సహితము దీవించబడిరి
శత్రువులను సంహరించిరి – సింహాసనము లెక్కిరి ॥యేసయ్యా॥

మనుష్యుల నమ్ముట కంటే
యేసయ్యా నినునమ్ముటే మేలు
రాజుల నమ్ముట కంటే - క్రీస్తు రాజా నిను నమ్ముటే మేలు
ఈ నమ్మిక వమ్ముకాదు – నా నమ్మిక సిగ్గుపడదు ॥యేసయ్యా॥

# స్తోత్రం యేసయ్యా

ప॥ స్తోత్రం యేసయ్యా - స్తుతి స్తోత్రం యేసయ్యా
ఇశ్రాయేలీయుల - స్తుతి సింహాసనా సీనుడా
నా స్తుతుల సింహాసనముపై ఆసీనుడవు కమ్ము
అయ్యా...ఆసీనుడవు కమ్ము ||స్తోత్రం యేసయ్యా॥

ఇశ్రాయేలీయులు - ఇబ్బంది కొలిమిలో
మగ్గు చున్నప్పుడు - మొరనే విన్నావు
దిగివచ్చావు - దర్శనమిచ్చావు
విడిపించావు - నడిపించావు
వాగ్ధత్త భూమిలో...చేర్చావు ||స్తోత్రం యేసయ్యా॥

కర్మేలు పర్వతముపై - కరుణే చూపావ
ఏలియా ప్రార్థనను - అంగీకరించావు
దిగివచ్చావు - దహియించావు
దేవుడు నీవేనని - ఋజువు పరచావు
ఋజువు..పరచావు ||స్తోత్రం యేసయ్యా||

నా మదిలో నీవున్నావు - నా మనసులో నీవున్నావు
నా ఎదలో నీవున్నావు - నా హృదిలో నీవున్నావు
నన్ను పిలచిన దేవుడవు - పిలిచితే పలికే దేవుడవు
మహిమ సేవను నాకిచ్చావు
మహిమలో నన్ను చేర్చెదవు
మహిమలో..నన్ను చేర్చెదవు ||స్తోత్రం యేసయ్యా॥

# నూతన గానము చేయుడి

ప॥ నూతన గానము చేయుడి - నూతన కీర్తన పాడుడి
నూతన హృదయంతో - నూతనమైన ఆకాంక్షతో
పాడుడి - ఆడుడి - ఆడిపాడి స్తుతియించుడి ॥నూతన గానము॥

తంబురను - సితారను - తంతి వాయిద్యములను
మించిన సిలువ సితారతో - పాడుడి - ఆడుడి
ఆడిపాడి స్తుతియించుడి
ప్రభును స్తుతియించుడి – ప్రభును స్తుతియించుడి
ప్రియ సంఘమా – ప్రభుని స్తుతియించుడి ॥నూతన గానము||

సరిగ, పదని, రిగమ, దనిస మించిన సంగీత స్వరములతో
పాడుడి - ఆడుడి - ఆడిపాడి స్తుతియించుడి
ప్రభును స్తుతియించుడి – ప్రభును స్తుతియించుడి
ప్రియ నేస్తమా - ప్రభును స్తుతియించుడి ॥నూతన గానము॥

పరిశుద్ధుడు - పరిశుద్ధుడు - పరిశుద్ధుడు అని స్తుతియించెడి
కెరాబు - సెరాపులను మించిన
పాడుడి – ఆడుడి – ఆడిపాడి స్తుతియించుడి
ప్రభును స్తుతియించుడి – ప్రభును స్తుతియించుడి
ప్రియజనమా – ప్రభును స్తుతియించుడి ॥నూతన గానము॥

# నూతన ఆరాధన

ప | నూతన ఆరాధన - నాలో సంతోష ఆరాధన
రక్షకుని ఆరాధన - నిత్య జీవమిచ్చే ఆరాధన
ఆరాధన - ఆరాధన - నా దేవునికి ఆరాధన
హల్లేలూయ - హల్లేలూయ - నాదేవునికి ఆరాధన ||నూతన ఆరాధన||

జీవాధిపతికి ఆరాధన
నిత్య జీవమిచ్చే యేసుకు ఆరాధన
సత్య స్వరూపికి ఆరాధన
సాక్ష్య మిచ్చుయేసుకు ఆరాధన
ఆరాధన - ఆరాధన - నాదేవునికి ఆరాధన ||నూతన ఆరాధన||

శాంతి స్వరూపికి ఆరాధన - సమస్తమిచ్చు యేసుకు ఆరాధన
నీతి స్వరూపికి ఆరాధన - నెమ్మదిచ్చు యేసుకు ఆరాధన
ఆరాధన - ఆరాధన - నాదేవునికి ఆరాధన ||నూతన ఆరాధన|

కరుణ స్వరూపికి ఆరాధన
కృపనిచ్చు యేసుకు ఆరాధన
ఆత్మ స్వరూపికి ఆరాధన - ఆత్మనిచ్చు యేసుకు ఆరాధన
ఆరాధన - ఆరాధన - నాదేవునికి ఆరాధన ||నూతన ఆరాధన||

# నీలోనే నా జీవం

ప॥ నీలోనే నా జీవం నీలోనే నా జీవనం
దాచ బడియున్నది - అది దాగుగొనుచున్నది ॥నీలోనే॥

అంతలోన బడి
అంతలో మాయమగు నా జీవము
నీటి బుడగలా - చితికి శల్యమగుచుండగా
నీ కరుణ ఆధారమే - నా జీవనాధరమై
నన్ను బ్రతికించెను - నన్ను బ్రతికించెను ॥నీలోనే॥

నా స్నేహితులు - నా బంధువులు
బండ మీద మంచును పోలివారు
శ్రమకలుగగానే - ఆవిరైనట్లు ఎగిరిపోదురు
నీ కృప వాత్సల్యమే
నాతోడై నన్ను నడిపించెను ॥నీలోనే॥

# యేసు నీ కృప నను విడువదు

ప॥ యేసు నీ కృప నను విడవదు
యేసు నీ ప్రేమ నను మరువదు
విడవదు - మరవదు - మరవదు - విడవదు

సంవత్సరములు జరుగుచుండగా
నీ కృప బాహుళ్యములో అత్యధికమగుచుండగ
కలతడను - కలవర పడను
కలవరపడను - కలత పడను
నీ కృపా బహుళ్యము - నిత్యము నాలో
నిలచుచున్నందున ॥యేసు నీకృప॥

సిలువలో నీవు కార్చిన రక్తము
నా హృదిలో నుండి నా దేహ మంతయు
ప్రవహించుచుండగా
జడియను - బెదరను - బెదరను - జడియును
నీకృపా రక్తము - నిత్యము నాలో
ప్రవహించుచున్నందున ॥యేసు నీకృప॥

పొలములో పైరు ఫలింపక పోయినను
ఐశ్వర్యమే రెక్కలొచ్చి ఎగిరిపోయినను
తొందరపడును - తొట్రుపడను
తొట్రుపడను - తొందరపడును
నీ కృపా మహదైశ్వర్యం - నిత్యము నాలో
ప్రవహించుచున్నందున ॥యేసు నీకృప॥

# అంతా నీ వేనయ్యా

ప॥ అంతా నీవేనయ్యా - జగమంతా నీవేనయ్యా
మహిమంత నీవేనయ్యా - స్తుతి స్తోత్రం నీకేనయ్యా. ॥అంతా॥

నా శాపముకై నీవు సిలువలో – వ్రేలాడితివివయ్యా
నా పాపముకై నీవు సిలువలో - మరణించావయ్యా
నీ ఋణము తీర్చుటకై - నేనేమి చెల్లింతునయ్యా
ఆత్మతో - సత్యముతో - నిన్నారాధింతునయ్యా ॥అంతా॥

నీ రక్తముచే నను విమోచించావయ్యా
నీ కృపచే నను రక్షించావయ్యా
నీ ఋణము తీర్చుటకు - నేమి నికిత్తునయ్యా
విరిగి నలిగిన హృదయముతో నిన్నారాధింతునయ్యా ॥అంతా॥

# వీచుము దేవా

చ॥ వీచుము దేవా వీచుము బలమైన నీ గాలిని
వీచుము ప్రభువా వీచుము బలమైన నీ ఆత్మను
నాపైన - మాపైన వీచుము దేవా వీచుము
బలమైన నీ గాలిని ||వీచుము||

ఎర్రసముద్రమును రెండుగ చీల్చి
ఆరిననేలపై నీజనులను నడిపించిన
బలమైన తూర్పుగాలిని ||వీచుము||

ఏలియా - ఎలీషాలను వేరుచేసి
ఏలియాను - పరమున కెక్కించిన
బలమైన సుడిగాలిని ||వీచుము||

అకస్మాత్తుగా, అపొస్తలుల మీదికి
దిగివచ్చి శక్తి నిచ్చిన
బలమైన అగ్ని గాలిని ||వీచుము||

# నీవుతప్ప నాకెవ్వరున్నారు

ప|| నీవుతప్ప నాకెవ్వరున్నారు నా యేసయ్యా
జయము నీదేనయ్యా - జయము నీదేనయ్యా
నా యేసయ్యా - నా యేసయ్యా
జయము నీదేనయ్యా.... ||నీవు తప్ప||

ఆపదలలో నా దాగుచోటు - నీ వే యేసయ్యా
నాకైతే దేవా, నీ పొందు ధన్యకరమయ్యా
నా యేసయ్యా - నాయేసయ్యా ||నీవు తప్ప||

నా బారమంతయు భరించినావు నా యేసయ్యా
నా మట్టుకైతే నా దేవా - నా భాగము నీవేనయ్యా
నా యేసయ్యా - నా యేసయ్యా ||నీవు తప్ప||

లేమిలో కలిమినిచ్చావు - నా యేసయ్యా
నేనైతే దేవా బ్రతుకుట - నీయందేనయ్యా
నా యేసయ్యా - నా యేసయ్యా
జయము నీదేనయ్యా ||నీవు తప్ప||

# కృపనే కోరుకొంటిని

ప॥ కృపనే కోరుకొంటిని - నీ కృపకై వేడు కొంటిని
నీ కృప దయచేయుము..యేసయ్యా
నీ కృప దయచేయుము.
అయ్యా - అయ్యా యేసయ్యా - నీ కృపలేకుంటే
నేబ్రతకలేనయ్యా – నే బ్రతక లేనయ్యా ॥కృపనే॥

నీ కృప నిత్యమైనది - నీ కృప సత్యమైనది
నీ కృపలో జీవమున్నది - నీ కృపలో నిత్య రక్షనున్నది ॥కృపనే॥

నీ కృప విడిచి పోనిది - నీ కృప తరగి పోనిది
నీ కృపలో ఆదరణ వున్నది నీ కృపలో
నిత్య సమాధానమున్నది ॥కృపనే॥

నీకృప బలమైనది - నీ కృప విలువైనది
నీ కృపలో అభిషేకమున్నది "నీ కృపలో
నిత్య రాజ్యమున్నది ॥కృపనే॥

# నా శైలమ

ప|| నా శైలమ - నా ఆశ్రమదుర్గమ - రక్షణశృంగమ
నా నవజీవన మార్గమున....
యేసయ్యా - నీ సన్నిధిలో..సాగిలపడినే నమస్కరించి
స్తుతి గీతములు పాడెద...స్తుతి గీతములు పాడెద
స్తుతి ఘనత, మహిమ ప్రభావములు - నీకె అర్పించెద ||నాశైలమ||

నీ నామము - నాగానామృతము
నీ మాటలు – నాకు మధురామృతము
గానా మృతము - మధురామృతము
మధురామృతము - గానా మృతము ||నాశైలమ||

నీ కృపయే - నాకు జీవామృతము
నీ నిబంధన – నాకు నిత్యామృతము
జీవా మృతము - నిత్యామృతము
నిత్యామృతము - జీవామృతము ||నాశైలమ||

నీ పనులే - నాకు ప్రేమామృతము
నీ ధ్యాసే - నాకు ప్రాణామృతము
ప్రేమామృతము - ప్రాణామృతము
ప్రాణామృతము - ప్రేమామృతము ||నాశైలమ||

# మృత్యుంజయుని గంటలు..

ప॥ మ్రోగింది ఈలోకంలో మృత్యుజయుని గంటలు
పలికింది నా హృదయంలో - పునరుత్థానుని మాటలు
ఇది విజయ సంకేతం
యేసుకే జయం - జయం దిగ్విజయం ॥మ్రోగింది॥

నేనే మార్గమును - నే నే సత్యమును
నేనే జీవమును - అని పలికిన యేసుమాటలు ॥మ్రోగింది॥

నేనే మొదటి వాడను - నే నే కడపటివాడను
మృతుడనైతిని గాని - యుగయుగములు
జీవించువాడను - అని పలికిన యేసుమాటలు ॥మ్రోగింది॥

నేనే ఉన్నవాడను – అనువాడను
రానైయున్న వాడను - అని పలికిన యేసుమాటలు ॥మ్రోగింది॥

# నీ కోరిక సిద్ధింపజేసి...

ప|| నీ కోరిక సిద్ధింప చేసి - నీ ఆలోచన యావత్తును
సఫలపరచును గాక - సఫలపరచును గాక

అపి. |అవునని - అవును - అవునని
కాదని కానే కాదని చెప్పే దేవుడు
కానే కాదయ్యా నిన్న నేడు నిరంతరం
జీవించుచున్నాడు ॥నీ కోరిక॥

ఎస్తేరు కోరికను - సిద్ధింపజేసి
తన ఆలోచనయావత్తును - సఫల పరచేనుగా
దయాకిరీటమునే ధరింప జేసి
షూషాను కోట రాణిగా స్థిరపరచెనుగా ॥నీ కోరిక॥

దావీదు కోరికను సిద్ధింపచేసి
యెరుషలేమును స్వాస్థ్యముగా నిచ్చి
దావీదు నక్షత్రం ధగధగ లాడించి
సీయోను కోట రాజుగా స్థిరపరచెనుగా ॥నీ కోరిక॥

యోహాను కోరికను - సిద్ధింపజేసి
పత్మాసు దీపములో – పరవాసిగా చేసి
పరలోక తలుపు తెరచి - పరమున కెక్కించి
యేసయ్యా కుడివైపు కూర్చుండ బెట్టెనుగా ॥నీ కోరిక॥

# తండ్రియైన దేవా...

ప॥ తండ్రియైన దేవా - కుమారుడైన దేవా
పరిశుద్ధాత్మ దేవా - మీకే స్తోత్రములు
మీకే స్తోత్రములు ||తండ్రియైన||

తండ్రీ నీ చేతిలో జిగటమన్ను నేను
నీ కిష్టమైన పాత్రగా నన్ను చేయుము
నీ కిష్టమైన పాత్రగా నన్ను చేసి
నీ కిష్టమైన రీతిగా ఆశీర్వదించుము ||తండ్రియైన||

కుమారుడైన దేవా - ద్రాక్ష వల్లి నీవు
నీ కిష్టమైన తీగగా నన్ను చేర్చుము
నీ కిష్టమైన తీగగా నన్ను చేర్చి
నీ కిష్టమైన రీతిగా ఫలింపజేయుము ||తండ్రియైన||

పరిశుద్ధాత్మ దేవా - కృపావరములిమ్ము
నీ కిష్టమైన వరములిచ్చి - నన్ను వాడుకొమ్ము
నీ కిష్టమైన వరములిచ్చి – నన్ను వాడుకొమ్ము ||తండ్రియైన||

# నా ప్రియమైన యేసయ్యా

ప॥ నా ప్రియమైన యేసయ్యా
నీ...ప్రేమ అధికమయా
నీ ప్రేమ చాలునయా
నా కన్నీళ్ళు తుడిచావయ్యా
నా కడగండ్లు తీర్చావయ్యా ||నాప్రియమైన||

అపాదమస్తకము మొదలు
నఖశిర పర్యంతరము వరకు
నీవు ప్రేమ స్వరూపివయ్యా
నీవు ప్రేమ స్వరూపివయ్యా ||నాప్రియమైన||

భూమ్యాంతముల నుండి
భుదిగంతముల వరకు
నీవు ప్రేమామయుడవయా
నీవు ప్రేమా మయుడవయా ||నాప్రియమైన||

నాకై శిలువను మోసావయ్యా
నాకై శ్రమలు సహించావయ్యా
నాకై ప్రాణము పెట్టావయ్యా
నిత్య జీవము నిచ్చావయ్యా ||నాప్రియమైన||

# దేవా స్తోత్రముల్

ప|| దేవా స్తోత్రముల్ - యేసురాజా స్తోత్రముల్

ఆపద్బాంధవ స్తోత్రముల్ - అనాది రక్షక స్తోత్రముల్
అద్వితీయుడా స్తోత్రముల్ - అధి సంభూతుడా
స్తోత్రముల్ ||దేవా||

నీతి స్వరూపుడా స్తోత్రముల్– నిత్యుడగు తండ్రీ
స్తోత్రముల్
సత్యా స్వరూపి స్తోత్రముల్ - సర్వాధికారి స్తోత్రముల్ ||దేవా||

కృపా స్వరూపి స్తోత్రముల్ - కరుణా స్వరూపి స్తోత్రముల్
దయాస్వరూపి స్తోత్రముల్ - దీన బాంధవ స్తోత్రముల్ ||దేవా||

ఆశ్చర్యకరుడా స్తోత్రముల్ - అనంతర్యామి స్తోత్రముల్
జ్యోతిర్మయుడా స్తోత్రముల్ - జీవాధిపతి స్తోత్రముల్ ||దేవా||

# కృపాసింహాసనాసీనుడా

ప॥ కృపా సింహాసనా సీనుడా - నా యేసురాజా
నీ కృపనిత్యము - నీ సన్నిధిలో నాకై వుంచబడినందున
నీ కృపను గూర్చిగానము చేయుదును
నిన్ను ఆరాధింతును నీ కృప నాకు చాలును నీ కృప నాకు చాలును
నీ కృప - నాకు చాలును ||కృపాసింహాసనా॥

అనుదినము నీవాత్సల్యత
నూతనముగా పుట్టుచున్నందున
నను నశియింపక - నీ కృప నన్ను రక్షించుచున్నందున
నీ కృపను గూర్చి రక్షణ గానము చేయుదును
నిను ఆరాధింతును ||కృపాసింహాసనా॥

అనుదినము నా భారము భరించుచు
నీ కృప చేతనన్ను నడిపించుచున్నందున
నీ కృపను గూర్చి ఉత్సాహగానము చేయుదును
నిను ఆరాధింతును ||కృపాసింహాసనా॥

అనుదినము నాప్రార్థన అంగీకరించుచు
నీ కృపలో ఈవులిచ్చుచున్నందున
నీ కృపను గూర్చి ఉల్లమున నిత్యగానము చేయుదును
నిన్ను ఆరాధింతును ||కృపాసింహాసనా॥

# నీ కోసమే నా యేసయ్యా

ప॥ నీ కోసమే నీ కోసమే నీ కోసమే నా యేసయ్యా
నా ప్రాణము ఆశతో ఎదురుచూచుచున్నది
నా ఆత్మ నీరాక కోసమే నిరీక్షించుచున్నది
నిరీక్షించుచున్నది ||నీ కోసమే॥

నా మనస్సు అను నడుము కట్టుకొని
నిబ్బరమైన బుద్ధి గలవాడనై –
తేబడువాడబారని స్వాస్థ్యముకై నిరీక్షించుచున్నది ॥నీ కోసమే॥

నా దీపమును వెలిగించుకొని
బుద్ధిగల కన్యకను పోలి -
సిద్ధిలో నూనె నింపుకొని పెండ్లి కుమారుడ
నీరాకకై నిరీక్షించుచున్నది - నిరీక్షించుచున్నది ||నీకోసమే||

ఉన్నతమైన పిలుపుగైకొని -
విశ్వాసమును కాపాడుకొని -
ఇయ్యబోవు నీతి కిరీటముకై నిరీక్షించుచున్నది
నిరీక్షించుచున్నది ||నీ కోసమే॥

# పరిశుద్ధ నామంలో...

ప॥ పరిశుద్ధ నామంలో - నేనెప్పుడు స్తుతించెదను
ఇప్పుడు, ఎప్పుడు, ఎల్లప్పుడు - నే స్తుతించెదను
నే స్తుతించెదను....

సర్వోన్నత స్థలములలో - నివసించువాడు ఆయనే
ఎవ్వరు ప్రవేసింపరానీ – తేజస్సులో ఉన్నవాడు
ఆయనే యేసు - ఆయనే యేసు ఆయనే యేసు

He is Jesus—He is Jesus. — He is Jesus

He is Jesus....He is Jesus — Jesus ||పరిశుద్ధ||

పాపినైన నా కొరకు - పరము విడచి భూమికొచ్చెను
దేవాది దేవుడై యుండియును- దాసుని రూపము దాల్చెను
ఆయనే యేసు - ఆయనే యేసు ఆయనే యేసు

He is Jesus....He is Jesus ....He is Jesus

He is Jesus ....He is Jesus….Jesus ||పరిశుద్ధ||

మనుష్యుడైన నా కొరకు - మనుష్యకుమారుడుగ పుట్టెను
సిలువ మరణమగునంత వరకును విధేయతో చూపెను
ఆయనే యేసు - ఆయనే యేసు - ఆయనే యేసు

He is Jesus....He is Jesus ....He is Jesus

He is Jesus ....He is Jesus….Jesus ||పరిశుద్ధ||

# హల్లెలూయ - అనిపాడి

ప|| హల్లెలూయ అని పాడి, స్తుతించి ఘనపరచి, మహిమ పరచెద
మహిమ పరచెద - నే మహిమ పరిచెద

ఈ దేహము దేవాలయము - పరిశుద్ధ ఆత్మ నిలయము
పాడుచేసుకొనక - నే పదిల పరచుకొందును ||హల్లెలూయ||

నిజమైన పెండ్లి కుమారుడు నీవయ్యా
నిజమైన వధూ సంఘము యేమయ్యా
ఎత్తుకొని పోయెదవు - నూతన యెరుషలేములో ఉంచెదవు . ||హల్లెలూయ||

జీవ వృక్షఫలము – భుజింప నిత్తువు
జీవ జలము - త్రాగ నిచ్చెదవు
నీవే నాకు దేవుడవు - మేమే మీకు దాసులము ||హల్లెలూయ||

# మా మధ్యన నివసించు

పII మా మధ్యన నివచించువాడవు - మా యేసు రాజవు
స్తోత్రములు - స్తోత్రములు - నీకు స్తోత్రములు IIమామధ్యన||

భయపడకు నీకు నేను తోడైయున్నాను
సహాయము చేయు వాడను నేనే - దిగులు పడకు మన్నావు
స్తోత్రములు - స్తోత్రములు – నీకు స్తోత్రములు
యేసురాజా ..... IIమామధ్యన||

పర్వతములు తొలగినను - మెట్టలు తత్తరిల్లిలను
నాకృప నిన్ను విడచిపోదు నా సమాదానము నీకుండునన్నావు
స్తోత్రములు - స్తోత్రములు - నీకు స్తోత్రములు
యేసురాజా .... IIమామధ్యన||

నా నిబంధన మీరి పోకు – నా మాట శ్రద్ధగా వినుము
నా దీవెనలన్నియు - ఎల్లప్పుడు నీ కుండును
స్తోత్రములు - స్తోత్రములు - నీకు స్తోత్రములు
యేసురాజా.... IIమామధ్యన||

# ఉన్నతుడా - మహోన్నతుడా

ప॥ ఉన్నతుడా మహోన్నతుడా - నీ చాటున నివసించుట
ఎంతమేలు - ఎంతోమేలు...
నాకు ఎంతో మేలు ...నాకు ఎంతో మేలు ॥ఉన్నతుడా॥

వేటకారి ఉరిలో నుండి - నన్ను విడిపించితివి
నాశన కరమైన -తెగులు నుండి రక్షించితివి
నీ రెక్కల చాటున దాచితివి...
నాకు ఆశ్రయమైతివి.. ॥ఉన్నతుడా॥

నా ప్రక్కన - వేయి మంది పడినను
నా కుడిప్రక్కన - పదివేల మంది కూలినను
ఏ అపాయము రా నియ్యక
నన్ను కాచితివి - నన్ను కాచితివి... ॥ఉన్నతుడా॥

నా మార్గములన్నిటిలో....
నీ దూతల కాపు ఉంచితివి
దీర్ఘాయువు చేత - నన్ను తృప్తిపరచి
నీ రక్షణ నాకు - చూపితివి... ॥ఉన్నతుడా॥

# ఆకాశ మందున్న దేవా....

ప॥ ఆకాశ మందున్న దేవా - ఆనందమిచ్చు యేసు
నీ ప్రేమకు సాటెవ్వరు - నీ ప్రేమ శాశ్వతము
నీ నామములోనే - ఆనందము
నీ నామములోనే - ఆహ్లాదము
ఆనందము - ఆహ్లాదము - ఆహ్లాదము - ఆనందము. . ||ఆకాశ॥
.

నా అవసరతలన్నిటిలో...
నాకు యోహోవా - యీరైతివి
నా శ్రమలన్నిటిలోనా - నాకు యెహోవా షమ్మోతివి
నాకు యెహోవా యీరైతివి - నాకు యెహోవా షమ్మోతివి . ||ఆకాశ॥

నా భయము లన్నిటిలో....
నాకు యెహోవా మోలైతివి
నా యుద్ధములన్నిటిలో - నాకు యెహోవా నిస్సైతివి
నాకు యెహోవా మోలైతివి - నాకు యెహోవా నిస్సైతివి ||ఆకాశ॥

నన్ను స్వస్థ పరచుటలో...
నాకు యెహోవా రాపాతైతివి
నాకు శాంతి నిచ్చుటలో
నాకు యెహోవా షాలేమైతివి
యెహోరాపాతైతివి - యెహోవా షాలేమైతివి ||ఆకాశ॥

# ఆత్మ దేవుడా

| ప॥ ఆత్మ దేవుడా - ఆది నుండి ఉన్నవాడా
ఆత్మలపైకి - ఆగకరమ్ము.
నూతన వత్సరమున - నెమ్మది నిమ్ము
నూతన ఆత్మలకు - నడిపింపు నిమ్ము. . || ఆత్మ||

లోకముపైన - జయము నిమ్ము
లోకాశలపైన – విజయమునిమ్ము
బాధలు, బందిరీలు లేనివారమై
నీదరికి చేరనిమ్ము.... || ఆత్మ||

జయపతాక - ఎగుర నిమ్ము
జయగీతము - పాడనిమ్ము
అపవాదిని తరిమి కొట్టనిమ్ము
దిగ్విజయము - పొందనిమ్ము || ఆత్మ||

ఆత్మలో పాడనిమ్ము
ఆత్మలో - ఆనందింప నిమ్ము
నూతన - ఆరాధన చేయనిమ్ము
నూతనత్వము నాలో – కలుగనిమ్ము || ఆత్మ||

# నిత్యము

ప|| నిత్యము, నిరంతరము - యుగయుగములు
తరతరములు, శతాబ్ధాలు - దశాబ్ధాలు
గతించిపోయినా....

నీవు వున్నావయ్యా – నీవు వున్నావయ్యా
నీవు వున్నావయ్యా నాతోడుగా – ఇమ్మానుయేలుగా
నీవు వున్నావయ్యా నాయేసయ్యా – నీవు వున్నావయ్యా ||నిత్యము||

నీవు సృజించిన సూర్యుని - కాంతి కిరణములు క్షీణించి పోలేదు
నీవు పుట్టించిన చంద్రుని – వెలుగు తరగి పోలేదు
ఆకాశ నక్షత్రములు..విరజిమ్మి వెదజల్లు చున్నది
నీ మహిమను ..నీ మహిమను.. ||నిత్యము||

నీవు చింధించిన రక్తము - నిత్య శక్తి వంతమైనది
ప్రతి మనిషి పాపమును క్షమించి = పరిశుద్ధ పరచుచున్నది
నీ దీర్ఘశాంతము – ప్రతి ప్రజమారుమనస్సు పొందాలని
కనిపెట్టు చున్నది..కనిపెట్టు చున్నది.. ||నిత్యము||

నీ వాగ్ధానములు - నిత్య సత్యములు
అవి మాపట్ల - నెరవేర్పు కలుగుచున్నవి
వాగ్ధాన పూర్ణుడా - నా యేసయ్యా
నిత్య జీవము - సంవృద్ధిగా ఇచ్చుచున్నవయ్యా ||నిత్యము||

# కోటి కోటి స్తోత్రములు

ప॥ కోటి కోటి స్తోత్రములు - నీకే యేసయ్యా
కోటి కోటి వందనములు - నీకే నయ్యా
సర్వాధికారియైన - దేవుడవయ్యా
సర్వలోక నాధుడవు - నీవే యేసయ్యా ||కోటి||

తండ్రియైన - దేవుడవు నీవే యేసయ్యా
కుమారుడవైన దేవుడవు - నీవే యేసయ్యా
పరిశుద్ధాత్మ దేవుడవు - నీవే యేసయ్యా
కృపా సత్యా సంపూర్ణుడవు - నీవే యేసయ్యా ||కోటి||

బోధలెన్నో నాకు – చేసావయ్యా
నా బాధలన్నిటిని - తీర్చావయ్యా
దుఃఖమును - సంతోషముగా మార్చినావయ్యా
దరిద్రతను - ఐశ్వర్యముగా చేసినావయ్యా ||కోటి||

జీవపు మాటలెన్నో - నాకు చెప్పావయ్యా
జీవజలపు ఉదరములో – ప్రవహించెనయ్యా
శాపమును ఆశీర్వాదముగా మార్చినావయ్యా
నిత్యశిక్షణను నిత్యరక్షణగా జేసావయ్యా ||కోటి||

# నీఉంటే నాకు

ప॥ నీఉంటే నాకు భయమెందుకు - నీవున్న వేరేవారెందుకు
నీ జాడలోనే అడుగులునావి .నా పాటలోనే మాటలు నీవి
యేసయ్యా - మాటలునీవి..
నీవే నా ఆధారం చితికిన నా గుండెకు మేలిమి బంగారు దారం. ||నీవుంటే॥

నీవుంటే నాకు వెలుగుమయం - నీవులేకుంటే చీకటి మయం
నీచెంత నాకు అరుణోదయం - నీ సన్నిధినాకు కరుణోదయం ||నీవుంటే॥

నీవే నాకు జీవాధారం - నీ కృపనాకు ప్రాణాధారం
నీవే నా రక్షణాధారం – నిరంతర స్తోత్రాధారం ||నీవుంటే॥

నీవే నాకు బహుఇష్టం - నీ ప్రేమ నాకు మహాఇష్టం
నా కష్టంలో సహితం – నీవే నాకు ఇష్టమయం ||నీవుంటే॥

# నా యేసు

ప|| నా యేసుతో నా జీవితం - అద్భుతమే అది ఆశ్చర్యమే
 తేనెలకంటెను - జుంటి తేనెల ధారల కంటెను
నీ నీ వాక్యమే- మధురం, మధురం మాధుర్యమే. .   ॥నా యేసుతో॥

కాలగతులెన్ని మారినా - కడలులే పొంగి పొర్లినా
 మారని నా యేసు ప్రేమ
మధురం…మధురం...మాధుర్యమే   ॥నా యేసుతో॥

నే నమ్మిన వారంతా - నను వమ్ము చేసినా
 జీవితమే బహు భారమైన - మారని నాయేసు
కృపా బాహుళ్యం....
మధురం…మధురం...మాధుర్యమే   ॥నా యేసుతో॥

ఆత్మాభిషేకముతో - ఆత్మల భారముతో
విరిగి నలిగిన - తరిగి కరిగిన నా హృదయంలో
 తరగని నాయేసు ఆధరణ....
మధురం…మధురం...మాధుర్యమే   ॥నా యేసుతో॥

# నీవే నీవే

ప॥ నీవే నీవే నా దేవుడవు - నీవే నీవే నా రక్షకుడవు
నా జీవితానికి - మార్గదర్శకుడవు నీవే ॥నీవే నీవే॥

యీజగతిలో నేను - జీవ వాక్యము చే బూని
జ్యోతినై ప్రకాశించుచు - నశించు ఆత్మలెన్నో
నీ సన్నిధికి చేర్చుటయే - అదియే నాకు మేలు
అదియే నాకు మరి మేలు ॥నీవే నీవే॥

సిలువే నా స్థావరము - సిలువ రక్తమే పవిత్రస్నానం
జీవించుచున్నది - నేను కాదు
నన్ను ప్రేమించి - నాకై ప్రాణంపెట్టిన - క్రీస్తు యేసే
జీవించుట, అదియే నాకు మేలు - అదియే నాకు మరి మేలు. ॥నీవే నీవే॥

బ్రతుకుట క్రీస్తు యేసే - చావైతే నాకులాభం
నే వెడలి పోయి – పరమునన్నున్న క్రీస్తుతో
నివసించుటయే - అదియే - నాకు మేలు
అదియే నాకు - మరి - మరి - మేలు ॥నీవే నీవే॥

# స్తోత్రరూపమగు

ప॥ స్తోత్రరూపమగు క్రొత్త గీతమునే పాడెద..ఆ...
నిరంతర స్తోత్రార్హుడా, నిత్యారాధనకు యోగ్యుడా
శాశ్వత కాలము నుండి, శాశ్వతకాలము వరకు నీవు
స్తుతింపబడుదువు గాక ||స్తోత్ర రూపమగు||

నీకు సాటైన వాడెవడు - నీకు సాటైన వాడెవడు
నీకు ముందుగాని నీ వెనుకగాని
ఎవ్వడు నిర్మింపబడలేదు
నీకు నీవే సాటి నీకు నీవే సాటి నీకు నీవే సాటి నా..యేసయ్యా ||స్తోత్ర రూపమగు||

నీ బాహు బలము భయానకం నీ బాహు బలము భయానకం
నీవు తెరచిన తలుపులు ఎవ్వరు మూయలేరు
నీవు మూసిన తలుపులు ఎవ్వరు తెరువలేరు
నీకు నీవే సాటి నీకు నీవే సాటి నీకు నీవే సాటి నా..యేసయ్యా ||స్తోత్రారూపమగు||

నీ పరిశుద్ధత అగ్నిమయం నీ పరిశుద్ధత అగ్నిమయం
నీవు పరిశుద్ధపరచితే పరిశుద్ధులం
నిను ఆరాధించుటకు యోగ్యులం
నీకు నీవే సాటి నీకు నీవే సాటి నీకు నీవే సాటి నా..యేసయ్యా ||సోత్రారూపమగు||

# దేవా నీ కృపను బట్టి

ప॥ దేవా నీ కృపను బట్టి
జీవించుచున్నాను ఈ దినము వరకు
దేవా నీ ప్రేమయే నడిపించుచున్నదిఈ గడియ వరకు
ఆయుష్కాలము నీవిచ్చినదయా
దినములు అన్నియు లెక్కించావయా సంవత్సరములు అంతట
నీ కృపేగా నన్నాదరించుచున్నది. ॥॥

కొట్లలోన ధాన్యం తరగిపోలేదులే
చేనిలోని పంట వాడబారలేదులే
పోషణకర్తవై పోషించావయ్యా
సమృద్ధిగ మమ్ము వృద్ధి చేసావయ్యా
ఇమ్మానుయేలు దేవా నీకే స్తోత్రము. ||సంవత్సరములు||

శత్రుసైన్యములు చుట్టు ముట్టినా
శోధనలు ఎన్నో ఆవరించిన
క్షేమాధారమై కాపాడావయ్యా
శాశ్వత ప్రేమతో హత్తుకున్నావయ్యా
ఇమ్మానుయేలు దేవా నీకే స్తోత్రము ||సంవత్సరములు||

పరిశుద్ధమైన సహవాసములో
జతపనివారమై మేముండుటకు
పరిశుద్ధాత్మ అభిషేకముతో
నీ రూపమునకు మార్చుకున్నావయ్యా
ఇమ్మానుయేలు దేవా నీకే స్తోత్రము ||సంవత్సరములు||

|

# అనురాగపూర్ణుడా

.॥ప|| అనురాగపూర్ణుడా సదయుడా
ఏమని వర్ణింపగలను నాపై చూపిన నీ ప్రేమను ॥॥
సంవత్సరములంతటఁ నూతన వాత్సల్యముతో
నీ కౌగిలిలో ఆనంద భరితనైతిని ॥॥

"అ॥ప॥ గానాలతో స్తుతి గానాలతో
రాగాలతో అనురాగాలతో
నీ సన్నిధిలో ఆనందభరితనైతిని ॥॥

"చ,, ఆకాంక్షతో పుర్ణ హృదయాశతో
నీ సన్నిధిలో మనవులు చేయగా
బహుప్రీతిగా నీవు ఆలకించిన్నావు
అగ్నిలో నన్ను పుటము వేసి
శుద్ధసువర్ణముగా నన్ను మార్చి
నీతి యందు మూల్యమైన
భూషణముగ నన్ను రూపించుకొంటివి. ॥॥ ॥గానాలతో॥

॥చ॥ మాధుర్యమే నీతో అనుబంధము
ప్రగతి పదమునకు సంకల్ప దారివై
బహుక్షేమముగా నడుపు చున్నావు నీవు
ఆయుష్కాలము అంతటి యందు
మహిమగలిగిన మార్గము నందు
పరిశుద్ధులతో పరిపూర్ణనతకు
వాగ్ధాన ఫలముగ ఏర్పరచుకొంటివి ॥॥ ॥గానాలతో॥

॥చ॥ మహనీయమే నీ కృప కిరణములు
పరిపూర్ణ సౌందర్య సీమోనులో నుండి
నిత్యప్రకాశముతో వెలుగుచున్నావు నీవు
రమ్యమైన నగరము నందు
అమరుల లోకాన నేనుండుటకు
సంసిద్ధతతో సంపూర్ణతకు
వేచియున్నాను నీ నిత్య రాజ్యముకై ॥॥ ॥గానాలతో॥

# కృపాసాగరా

పల్లవి: కృపాసాగరా..అనంత స్తోత్రార్హుడా..
సర్వయుగములలో నీకు సమము
భూరాజులలో నీకంటె ఘనులు - వేరెవ్వరులేరు..
కాలము మారిన దినములు గడిచిన - రాజులు ఏలిన రాజ్యాలె మారిన
మారదు నీ ప్రేమ..నన్ను విడువదు నీ కృప

॥అ॥ప॥ నీకె ఆరాధన స్తుతి ఆరాధన- నా హృదయ ఆలాపన

నీవు నడిపించు ప్రతిరోజు నా జీవితంలో
ఊహకందని ఆశర్యకార్యములు
నాఅక్కరలన్ని తీర్చితివి..- నీ సన్నిధిలో వేడుకొనగా ॥నీకె ఆరాధన॥

నాపై నీకున్న ఆలోచనలు అన్నియు
బహువిస్తారము లెక్కకు మించినవి
నీ ఆలోచనలు ఏకము చేసి
బహుతరములకు సాక్షిగ నిలిపితివి ॥నీకె ఆరాధన॥

నాకై రూపించే బహుమానములు అన్నియు
అతి శ్రేష్ఠములు నా ఆశను తీర్చునే
మహిమతో నీవు దిగివచ్చు వేళ
ఎదురవదును నేను శుభప్రద నిరీక్షణతో ॥నీకె ఆరాధన॥

# నీ కృపయే దినం దినం

పల్లవి: నీ కృపయే దినం దినం నన్ను నడిపించుచున్నది
అనుక్షణము నీ చేయి చాచి ఆశీర్వదించితివి
నా యేసయ్య నిన్ స్తుతించుట నా భాగ్యమే
ఇంత కన్న గొప్ప కార్యం లేనెలేదయ్యా

గాఢాంధకారము..నన్ను కమ్ముకొనగా
నీ మాటలే నా మదిలోన ఉండి
త్రోవకు వెలుగాయెను
నీ వాక్యమే దీపమాయెను.. ॥నీ కృపయే॥

ఆపద వేళలో నా ఆశ్రయమైతివి
కన్నీటిని తుడచి కౌగిటిలో చేర్చుకొని
ముద్దాడిన కన్న తండ్రివి..
నన్ను హత్తుకున్న పరమ తండ్రివి.. ॥నీ కృపయే॥

నే బ్రతుకు కాలమంత నీ మందిరములో
నివసించే భాగ్యం చిరకాలం నాకు - దీవెనగా మారెను..
కృపా క్షేమము వెంట వచ్చెను.. ॥నీ కృపయే॥

# విజయమే హే!

పల్లవి: విజయమే హే! విజయమే హే!
యేసురాజ మృతిని గెలిచి విజయశీలుడాయనే
మరణమా నీ ముళ్ళు విరచిన మహిమరాజ
మృత్యుంజయుడాయెనే

అ॥ప॥ నాకెంతో సంతోషమే నాకెంతో ఆనందమే
నా యేసు రారాజడు మరణము గెల్చెను..॥॥

పాపమునకు మరణం జీతమైయుండగా..
నిత్య జీవము నిత్య రాజ్యము
బహుమానమాయెనులే నాకు తన కృపలో.. ॥నాకెంతో॥

జీవగ్రంథము నందు నా పేరు లిఖించెను..
జీవ మార్గములో నా తోడు నిలిచి
వెనుతట్టి నడిపించెను నన్ను తన కృపలో.. ॥నాకెంతో॥

పరలోకమందు నాకు నివాసము ఏర్పరచెను..
పరమందు నేను పరిశుద్ధులతో
స్తుతిగానములు చేతును మహిమలో - తన కృపలో ॥నాకెంతో॥

# ఈ జీవితాన పదే పదే

పల్లవి: ఈ జీవితాన పదే పదే పాడనా - నీ నామమెంతో ఘనమైనది
నా జీవితాన.కొలువైనది - యేసయ్య నీ ప్రేమ మాధుర్యము
రుచి చూచిన నా బ్రతుకునకు నిత్యజీవము

నీ సారెపైన పాత్రగాను చేసినావు
నీ మనసులోన తలంపుగాను వుంచినావు
నీ దివ్య సన్నిధి ఇల నాకు పెన్నిది
నే పోవు స్థలము స్వాస్థ్యమాయే..
నా ప్రాణప్రియుడ యేసయ్యా ||ఈ జీవితాన||

నీ మందలోన నన్ను నీవు చేర్చినావు
నీ పొలములోన మొక్కగాను పెంచినావు
నీ యందె జీవించి నీతోనే ఫలియించి
నే బ్రతుకు కాలం ధన్యమాయే..
నా ప్రాణప్రియుడ యేసయ్యా ||ఈ జీవితాన||

నీ సంఘమునకు సాక్షిగాను నిలిపినావు
నీ రాజ్యమునకు వారసునిగా పిలిచినావు
నీతోనె పాలించే సీయోను నగరములో
నేనుండుట భాగ్యమాయ్యే..
నా ప్రాణప్రియుడ యేసయ్యా ||ఈ జీవితాన||